ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు




Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 80 గురువారం 05 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 80 Thursday 05 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## రాష్ట్రంలో 25 వేల మంది
# బోగస్ ఉద్యోగులు


- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నకిలీ ఉద్యోగులను సృష్టించిన ఏజెన్సీలపై ఆడిట్ చేసి కేసులు పెట్టాలని ఆదేశం
- మార్చి 6 నుంచి 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం
- ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠినంగా లేకుంటే కలెక్టర్లపై చర్యలని హెచ్చరిక
- రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న 1.70 లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఈ నకిలీ ఉద్యోగులను గుర్తించినట్లు తెలిపారు
- బోగస్ ఉద్యోగులను సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై ఆడిట్ చేయించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 04 :** రాష్ట్రంలో సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నారని, వారంతా కనీసం ఆధార్ కార్డు కూడా లేకుండా ఏళ్లుగా జీతాలు తీసుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న 1.70 లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఈ నకిలీ ఉద్యోగులను గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి బోగస్ ఉద్యోగులను సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై - మిగతా 2 లో

## డిజిటల్ జనగణనకు
# తెలంగాణ సిద్ధం

- మే 11 నుంచి తొలి దశ
- తెలంగాణలో జనగణన తొలి దశకు రంగం సిద్ధం
- మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల వివరాల సేకరణ
- దేశంలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ విధానంలో లెక్కింపు
- సొంతంగా వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్
- ఏ ఒక్క ఇల్లు వదలకుండా పక్కాగా లెక్కించాలని అధికారులకు ఆదేశాలు



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 04 :** దేశవ్యాప్తంగా జరగనున్న జాతీయ జనాభా గణన (జనగణన) ప్రక్రియలో భాగంగా తెలంగాణలో తొలి దశ పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు, ఇతర కట్టడాల వివరాలను నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల కార్యదర్శులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. - మిగతా 2 లో

## ఇవి మనిషి సృష్టించిన
# తీవ్ర విషాదాలు


2 లో

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఇరాన్‌లోని పాఠశాలపై మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మృతి
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్
- ఈ యుద్ధాలు రాబోయే తరాలకు తీరని శోకాన్ని మిగిలిస్తాయని వ్యాఖ్య


2 లో

## అమెరికా వద్ద
## క్షిపణి నిల్వలు తగ్గిపోతున్నాయా!

- పెంటగాన్ నివేదిక లీక్
- దాడులు మరో 10 రోజులు కొనసాగితే కీలక క్షిపణుల నిల్వలు తగ్గిపోవచ్చని హెచ్చరిక
- ఇంటర్ సెప్టర్ క్షిపణులు, గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ల నిల్వలు గణనీయంగా తగ్గినట్లు వెల్లడి
- ఆయుధ సంపత్తిని తిరిగి పెంచుకునేందుకు అధిక ఖర్చులు భరించాల్సి ఉంటుందన్న నివేదిక

## గల్ఫ్‌లో ఉద్రిక్తతల మధ్య భారతీయుల
# తరలింపునకు 58 ప్రత్యేక విమానాలు

- మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయుల తరలింపు
- 58 ప్రత్యేక విమానాలను నడుపుతున్న ఇండియన్ క్యారియర్లు
- ఇండిగో 30, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ 23 ఫ్లైట్స్ ఏర్పాటు
- టికెట్ ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్న పౌర విమానయాన శాఖ
- నిర్ధారణ లేకుండా ఎయిర్‌పోర్టులకు రావొద్దని ప్రయాణికులకు సూచన



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 04 :** మధ్యప్రాచ్యంలో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తరలించేందుకు భారత విమానయాన సంస్థలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఇవాళ ఒక్కరోజే 58 ప్రత్యేక విమానాలను నడుపుతున్నట్లు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇందులో ఇండిగో 30 విమానాలను, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కలిసి 23 విమానాలను నడపనున్నాయి.పశ్చిమాసియాలోని చాలా దేశాలు తమ గగనతలాన్ని మూసివేయడం లేదా కఠిన ఆంక్షలు విధించడంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు - మిగతా 2 లో

## వచ్చే ఎన్నికల్లో 70కి పైగా సీట్లు కావాలి
## 21 ఇస్తే ఒప్పుకోం

- జనసేన నేత కిరణ్ రాయల్
- వచ్చే ఎన్నికల్లో 70కి పైగా స్థానాల్లో పోటీ చేయడం ఖాయమని జనసేన నేత కిరణ్ రాయల్ వెల్లడి
- 21 సీట్లతో సరిపెట్టుకునే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- పవన్ కల్యాణ్ లేకుంటే కూటమి అధికారంలోకి వచ్చేది కాదని వ్యాఖ్య


2 లో

## రెండు కీలక బిల్లులకు
## ఆమోదం తెలిపిన ఏపీ శాసనమండలి

- అసైన్డ్ భూముల బిల్లు.. గ్రామ, వార్డు సచివాలయాల బిల్లుకు ఆమోదం
- అసైన్డ్ భూములను క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు లీజుకు ఇచ్చే అవకాశం
- గ్రామ, వార్డు సచివాలయాల పేరు మార్పు




**వార్త సంధ్య, అమరావతి, మార్చి 04 :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి రెండు కీలకమైన బిల్లులకు ఆమోదం తెలిపింది. అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లు, ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల పునర్వ్యవస్థీకరణ బిల్లులను మండలి ఆమోదించింది. - మిగతా 2 లో

## 3 నెలల్లో యుద్ధప్రాతిపదికన
# వర్సిటీల్లో పోస్టుల భర్తీ

- రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- వర్సిటీల్లో 3,371 ఖాళీ పోస్టులకు 3 నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ
- పాఠశాల విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ బడ్జెట్ డిమాండ్లపై అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి నారా లోకేశ్
- 2019-24 మధ్య విద్యాశాఖలో తీవ్ర విధ్వంసం
- 10 లక్షల మంది విద్యార్థులు బడులకు దూరమయ్యారని వెల్లడి
- విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్న మంత్రి లోకేశ్
- ఈ ఏడాది బడ్జెట్లో నాడు-నేడుకు రూ.1200 కోట్లు కేటాయించామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు



**వార్త సంధ్య, అమరావతి, మార్చి 04 :** విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అలానే ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి చూపిస్తామని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ బడ్జెట్ రూ.32,308 కోట్లు, ఉన్నత విద్యాశాఖ రూ.2,566 కోట్ల బడ్జెట్ డిమాండ్లపై మంత్రి అసెంబ్లీలో మాట్లాడారు. 2019-24 మధ్య విద్యాశాఖలో తీవ్ర విధ్వంసం జరిగిందని, 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడులకు దూరమయ్యారని మండిపడ్డారు. అన్ని సబ్జెక్టుల్లోనూ విద్యార్థుల్లో ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని, అక్షరాస్యత విషయంలో ఏపీని అట్టడుగు స్థానానికి చేర్చారని దుయ్యబట్టారు.ఐబీ, సీబీఎస్ఈ సిలబస్, - మిగతా 2 లో


# సంపాదకీయం

## చెప్పకనే చెబుతున్నా..



ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని హతం చేశామని ఇటు అమెరికా అటు ఇజ్రాయెల్ ఏకకంఠంతో ధృవీకరించినా, భారత ప్రధాని నరేంద్రమోదీ నోరువిప్పకపోవడం సముచితం కాదని కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మౌనం తటస్థం కాదు, తప్పించుకోవడం అంటున్నారామె. భారత విదేశాంగ విధానం లక్ష్యాలు, ఆశయాల మీద అనుమానాలు కలుగుతున్నాయని, దాని విశ్వసనీయత దెబ్బతింటున్నదని హెచ్చరించారు ఆమె. ఖమేనీ హత్యను ప్రశ్నించకుండా, ఇరాన్ సార్వభౌమత్వ ఉల్లంఘనను ఖండించకుండా మోదీ ప్రభుత్వం మౌనం పాటించడం అసలు సంఘటనల కంటే ఎక్కువ దిగ్భ్రాంతికి గురిచేస్తోందట. పార్లమెంట్ సమావేశాల్లోనైనా ఆయన చేత ఏదో మాట్లాడించాలని ఆమె ఎందుకు అనుకుంటున్నారో తెలియదు కానీ, నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ యుద్ధం విషయంలో అనుసరిస్తున్న విధానం మీద ఎవరికీ ఏ అనుమానాలూ లేవు. ఆయన ఇజ్రాయెల్‌లో ఒకే ఒక్కరోజు కాలూనివచ్చిన కొద్దిగంటల్లోనే ఆరంభమైన ఈ భీకర యుద్ధం గురించి నోరుతెరిచినదానికంటే ఎక్కువగా మౌనంగానే చెప్పేశారు. ఇరాన్ మీద ఇజ్రాయెల్ దాడిచేయగానే తాను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమీన్ నెతన్యాహూతో మాట్లాడినట్టు ఓ పోస్టుపెట్టారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగానూ, గల్ఫ్‌దేశాల్లోని అమెరికా స్థావరాల మీదా ఇరాన్ ప్రతీకారదాడులు చేయగానే తాను అరబ్ ఎమిరేట్స్ అధినేతతో ఫోన్‌లో మాట్లాడానని మరో ట్వీట్ చేశారు. ఎమిరేట్స్ అధినేతను బ్రదర్ అని సంబోధిస్తూ, ఆ దేశం మీద జరిగిన దాడులను మోదీ తీవ్రంగా ఖండించారు. రెండు ఫోన్‌కాల్స్, ఇటీవలి రెండు సమావేశాలు మన విధానాన్ని విస్పష్టంగా ప్రకటిస్తున్నాయని మీడియా విశ్లేషిస్తూంటే, ఇంకా మోదీ నోరువిప్పాలని డిమాండ్ చేయడం అనవసరం.యుద్ధం ఇప్పట్లో ఆగదు, ఈ క్షిపణిమోతల తరువాత, బూట్ల చప్పుళ్ళు కూడా వినబడతాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ అధినాయకుడు నెతన్యాహూ ముక్తకంఠంతో తేల్చేశారు. ఇరాక్ మాజీ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను భూగర్భం నుంచి వెలికితీసినప్పుడూ, ఉరితీసినప్పుడూ ఎంతటి అవమానకరమైన, వికారమైన భాష విన్నామో ఇప్పుడూ అదే వినబడుతోంది. ఎనభైనాలుగేళ్ళ వృద్ధుడు, రేపోమాపో దిగిపోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న తరుణంలో ఈ హత్య జరిగింది. గతంలో ఇరాన్ ఉన్నతాధికారులను, నేతలను అమెరికా హత్యచేసిన తీరుకూ, ఈ సామూహిక హత్యాకాండకూ ఉన్న తేడా అనేకులకు గుర్తుకువస్తున్నది. వేగంగా ప్రయాణిస్తున్న కారులో సైతం తాము లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తిని మాత్రమే హత్యచేయగలిగే నైపుణ్యం, సమర్థత, అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉండి కూడా, ఈ వృద్ధుడిని సకుటుంబసపరివారంగా హతం చేయడం ద్వారా అమెరికా మిగతా ప్రపంచాన్ని భయపెట్టి, వికటాట్టహాసం చేసింది. రాత్రికి రాత్రి దేశాధినేతలను ఎత్తుకుపోవడమే కాదు, ఎక్కడ దాక్కున్నా అతిభయానకంగా మట్టుబెట్టగల శక్తిసామర్థ్యాలు తమకు ఉన్నాయని ట్రంప్ చాటిచెప్పారు. గిట్టని పాలకుడిని మట్టుబెట్టిన తరువాత కూడా ఇంకా ఈ విధ్వంసం ఎందుకు అని కొందరి అనుమానం. ఖమేనీ స్థానంలోకి ఎందరు వచ్చినా వారూ హతం కావాల్సిందే కానీ, తమ కీలుబొమ్మ కుర్చీ ఎక్కేవరకూ ఈ యుద్ధమూ విధ్వంసమూ ఆగదని దానర్థం. కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకొనేందుకు అనాదిగా ఉపయోగిస్తున్న భవనాన్ని అమెరికా యుద్ధవిమానాలు నేలమట్టం చేయడంలో మీ పాలకులు ఎవరో నిర్ణయించేది మేమేనన్న హెచ్చరిక ఉంది. తమ మతపెద్దను అమెరికా హత్యచేయడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న షియాలకు ఆగ్రహాన్ని, ఆవేదనను కలిగించడం సహజం. చాలాచోట్ల నిరసనల్లో సున్నీలు కూడా పాల్గొన్నారని, మొత్తంగా ముస్లిం సమాజం మనసుగాయపడిందనే విశ్లేషణలు వింటున్నాం. ఆగ్రహావేశాలు వేగంగానే ఉపశమించవచ్చును కానీ, గాయం మానడం కష్టం. దీని ప్రభావం ఎన్నిరూపాల్లో ఎన్నివిధాలుగా ఉంటుందో భవిష్యత్తు చెబుతుంది. యుద్ధం కూడా నాలుగువారాల్లో ముగుస్తుందని ట్రంప్ అంటున్నా, ఒకవేళ నిజంగానే అది జరిగినా, రేపిన నిప్పు మాత్రం చల్లారదు. సద్దాం మరణానంతర ఇరాక్ కొత్తరకం ఉగ్రవాదశక్తులను ఎగుమతిచేసిన దుష్ప్రభావాలు ప్రపంచం ఇప్పటికీ చవిచూస్తోంది. గతకాలపు కత్తియుద్ధాల్లో శత్రువు తలతెగితే విజయం సాధించినట్టే. ఇప్పుడూ అదే జరిగినా యుద్ధం సాగుతోంది. రాజు మరణించగానే శత్రుసైన్యాలు దాసోహపడటం, రాజ్యమూ అంతఃపురం సహా సమస్త పరివారం వశం కావడం రాచరికాల్లోనే సాధ్యం.

# 3 నెలల్లో యుద్ధప్రాతిపదికన వర్సిటీల్లో పోస్టుల భర్తీ



**మొదటిపేజీ తరువాయి** – టోఫెల్ పేరుతో ప్రకటనలు, ప్రచారం తప్ప ఒక్క పనీ సరిగా చేయలేదని మంత్రి లోకేశ్ అన్నారు. నాడు-నేడు పేరుతో ప్రచార అర్భాటం తప్ప పనులు జరగలేదని విమర్శించారు. ఈ ఏడాది బడ్జెట్లో రూ.1200 కోట్లు కేటాయించామని వెల్లడించారు. ఏపీలో 100 శాతం అక్షరాస్యత సాధించేలా ప్రత్యేక ప్రాజెక్టు చేపట్టామని తెలిపారు. విద్యార్థులను యాక్టివ్ లెర్నర్లుగా మార్చేందుకు క్లిక్కర్ టెక్నాలజీ తెచ్చామని 300కు పైగా పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టును త్వరలో రాష్ట్రమంతా అమలు చేస్తామని చెప్పారు. లీప్ యాప్ ద్వారా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లల్ని అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. స్కూల్ కిట్లు, చిక్కీలు, గుడ్ల సరఫరాలో అవినీతి నివారించి రూ.1000 కోట్లు ఆదా చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ చెప్పారు.జీతభత్యాలు, సౌకర్యాలు ఏమీ లేకుండా నైతిక విలువలు పెంచటం బాధ్యతగా తీసుకున్న చాగంటి కోటేశ్వరరావుని సభాముఖంగా అభినందించారు. మా సొంత పిల్లలకు ఏం చేస్తామో అందరు పిల్లలకు అలాంటి సౌకర్యాలు ఉండాలని భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో యూనివర్సిటీలను రాజకీయ కేంద్రాలుగా మార్చటం, తమ బంధువుల్ని వీసీలుగా రిజిస్ట్రార్లుగా నియమించటం ద్వారా ఉన్నత విద్యారంగాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. తన కుమారుడు దేవాన్ష్‌ను బ్రాహ్మణి ఫోన్‌కు దూరంగా ఉంచి పుస్తకాలు చదవటం అలవాటు చేసిందని అన్నారు. అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు కోసం శోభా రియాల్టీ వారు రూ.100 కోట్లు సీఎస్సార్ నిధులు సెంట్రల్ లైబ్రరికి ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, సుందరపు విజయ్ కుమార్ విద్యారంగంపై మాట్లాడారు.3 నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ: విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వచ్చే 3 నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో 3,371 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటి భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఉన్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించి 3 నెలల్లో అవసరమున్న ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల సంఖ్య, ఆయా ఖాళీలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మండలిలో సభ్యుడు బొర్రా గోపిమూర్తి అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఖాళీల భర్తీకి 2018, 2023లో నోటిఫికేషన్ ఇచ్చారని వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ పాటించకపోవడంతో 2023 నోటిఫికేషన్‌ను కోర్టు తప్పుబట్టినందున సదరు ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపారు. ఇప్పటికే మేం ఏఏజీతో 3 సార్లు సమావేశమై పూర్తిస్థాయిలో చర్చించామని నూతన నోటిఫికేషన్ ఇవ్వాలని మేం నిర్ణయం తీసుకున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

# రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు

**మొదటిపేజీ తరువాయి** – సమగ్ర ఆడిట్ చేయించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆయన తీవ్రంగా ఆదేశించారు. కలెక్టర్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని అమలు చేయడంపై ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల భాగస్వామ్యంతో ఈ ప్రణాళికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఈ నెల 12న జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు, హెచ్చరికలు జారీ చేశారు. ధాన్యం సేకరణలో మోసాలకు పాల్పడే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, వారి నుంచి ధాన్యాన్ని వెనక్కి రాబట్టాల్సిన పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం మోపాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కలెక్టర్లు, ఎస్పీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులను గడువులోగా పరిష్క రించాలని, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, దానికి సంబంధించిన కార్యక్రమాలను ఒక వేడుక



వాతావరణంలో జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# వచ్చే ఎన్నికల్లో 70కి పైగా సీట్లు కావాలి, 21 ఇస్తే ఒప్పుకోం



**మొదటిపేజీ తరువాయి** – ఏపీ రాజకీయాల్లో జనసేన తిరుపతి నియోజకవర్గ ఇంఛార్జి కిరణ్ రాయల్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ 70కి పైగా స్థానాల్లో పోటీ చేయడం ఖాయమని, కేవలం 21 సీట్లు ఇస్తామంటే అంగీకరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికలతో పోలిస్తే జనసేన పార్టీ బలం గణనీయంగా పెరిగిందని, భవిష్యత్తులో సీట్ల సర్దుబాటులో ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన పరోక్షంగా మిత్రపక్షాలకు సూచించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వల్లే ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని కిరణ్ రాయల్ అన్నారు. "పవన్ కల్యాణ్ లేకపోతే టీడీపీ ఎన్నికల బరిలో నిలబడటమే కష్టమయ్యేది. ఈ విషయంలో టీడీపీ నేతలకు నేను సవాల్ విసురుతున్నా" అని వ్యాఖ్యానించారు. రాజమండ్రి జైలులో చంద్రబాబు ఉన్నప్పుడు టీడీపీ శ్రేణులు దిక్కుతోచని స్థితిలో ఉంటే, పవన్ ముందుకొచ్చి కూటమి ఏర్పాటు చేసి వారికి ధైర్యం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ క్లిష్ట సమయంలో పవన్ చూపిన చొరవ వల్లే కూటమి విజయం సాధించిందని, ప్రజలు పవన్ కల్యాణ్‌ను నమ్మి ఓట్లు వేశారని అభిప్రాయపడ్డారు.గత ఎన్నికల్లో తాను పోటీ చేయకపోవడానికి గల కారణాలను కూడా కిరణ్ రాయల్ వివరించారు. రాజకీయాల్లో ప్రజాబలంతో పాటు ఆర్థిక బలం కూడా అవసరమని, ఆ సమయంలో ఆర్థికంగా బలంగా లేకపోవడం వల్లే పోటీకి దూరంగా ఉన్నానని తెలిపారు. తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్, హరిప్రసాద్‌తో తనకు విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఆయన ఖండించారు. తామంతా పవన్ నాయకత్వంలో జనసేన పార్టీ బలోపేతం కోసమే పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.2024 ఎన్నికల్లో టీడీపీ-జనసేన- బీజేపీ కూటమిగా పోటీ చేశాయి. జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాల్లోనూ 100 శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రక విజయం సాధించింది. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# డిజిటల్ జనగణనకు తెలంగాణ సిద్ధం

**మొదటిపేజీ తరువాయి** – **దేశంలోనే తొలిసారి డిజిటల్ లెక్కింపు**

ఈసారి జనగణన ప్రక్రియలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకోనుంది. దేశ చరిత్రలోనే మొదటిసారి జనాభా లెక్కలను పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో చేపట్టనున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా నేరుగా స్మార్ట్‌ఫోన్లలో వివరాలను నమోదు చేస్తారు. ఇది సమాచార సేకరణలో వేగాన్ని, కచ్చితత్వాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, పౌరులు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు "సెల్ఫ్-ఎన్యూమరేషన్" పేరిట ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా అందుబాటులోకి తేనున్నారు. ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మే 11కి 15 రోజుల ముందు నుంచే ప్రారంభమవుతుందని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు.

**పక్కాగా వివరాలు నమోదు చేయాలి: సీఎస్**

క్షేత్రస్థాయిలో వివరాల సేకరణలో ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని సీఎస్ స్పష్టంగా ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం భౌగోళిక సరిహద్దులను కచ్చితంగా నిర్ధారించుకోవాలని సూచించారు. మారుమూల గిరిజన తండాలు, పట్టణాల్లోని మురికివాడలతో సహా రాష్ట్రంలోని ఏ ఒక్క కట్టడాన్ని కూడా వదిలిపెట్టకుండా జాబితాలో చేర్చాలని ఆయన స్పష్టం చేశారు. ఈ బృహత్కార్యక్రమం విజయవంతం కావడానికి గణకులు, పర్యవేక్షకులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జనాభా లెక్కల విభాగం రాష్ట్ర సంచాలకురాలు భారతీ హోళికెరి, డేటా సేకరణ కోసం రూపొందించిన మొబైల్ యాప్ పనితీరు, సమాచార భద్రతకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరి బాధ్యతలను ఆమె విశదీకరించారు. ఈ డిజిటల్ విధానం వల్ల సమాచార సేకరణలో పారదర్శకత పెరగడంతో పాటు, భవిష్యత్ ప్రభుత్వ పథకాల రూపకల్పనకు కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# గల్ఫ్‌లో ఉద్రిక్తతల మధ్య భారతీయుల తరలింపునకు 58 ప్రత్యేక విమానాలు

**మొదటిపేజీ తరువాయి** – పడుతున్నారు. ఈ సంక్షోభ పరిస్థితుల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నారు. ఎయిర్ ఇండియా, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశ ఎయిర్ వంటి సంస్థలు దుబాయ్, ఫుజైరా వంటి నగరాల నుంచి ఈ ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నాయి. ఈ విమానాలు న్యూఢిల్లీ, ముంబై, బెంగళూరు, కొచ్చి, అహ్మదాబాద్, తిరువనంతపురం విమానాశ్రయాలకు చేరుకోనున్నాయి.ప్రస్తుతం దుబాయ్ గగనతలం పాక్షికంగా మాత్రమే తెరిచి ఉంది. పరిమిత సంఖ్యలో విమానాలకు అనుమతినిస్తున్నారు. ఈ నేపథ్యంలో విమానయాన సంస్థ నుంచి నిర్ధారిత బయలుదేరే సమయం గురించి సమాచారం అందిన తర్వాతే విమానాశ్రయానికి రావాలని అధికారులు ప్రయాణికులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. అప్పటివరకు దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం లేదా అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లవద్దని కోరారు. మరోవైపు అబుధాబి నుంచి తమ కార్యకలాపాలను గురువారం (మార్చి 5వ తేదీ) మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఎతిహాద్ ఎయిర్‌వేస్ ప్రకటించింది.ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ముఖ్యమని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. రిఫండ్‌లు, రీషెడ్యూలింగ్, ఇతర సహాయక చర్యల విషయంలో ప్రయాణికులతో పారదర్శకంగా వ్యవహరించాలని అన్ని విమానయాన సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్లిష్ట సమయంలో విమాన టికెట్ల ధరలు అదుపు తప్పకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రయాణికులపై అనవసర భారం పడకుండా చూస్తామని మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది.



# రెండు కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన ఏపీ శాసనమండలి




**మొదటిపేజీ తరువాయి** – **అసైన్డ్ భూముల సవరణ బిల్లు – 2026**

మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో వివరించిన ప్రకారం, ఈ సవరణ ద్వారా ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములను క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు (సౌర, పవన విద్యుత్ వంటివి) లీజుకు ఇచ్చే అవకాశం లభిస్తుంది. బంజరు లేదా చౌడు భూములుగా ఉండి సాగుకు పనికిరాని అసైన్డ్ భూములకు ఈ లీజు ద్వారా భరోసా లభిస్తుంది. ఎకరాకు ఏడాదికి రూ. 31 వేల లీజు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి రెండేళ్లకు లీజు మొత్తాన్ని 5 శాతం మేర పెంచుతూ చట్టంలో సవరణ చేశారు.అసైనీదారుల పూర్తి అనుమతితోనే భూములు తీసుకుంటారు. ట్రై-పార్టీ అగ్రిమెంట్ (త్రిపక్ష ఒప్పందం) ద్వారా లబ్ధిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తారు. ఈ చట్టంతో రాష్ట్రంలో సుమారు రూ. 10 లక్షల కోట్ల విలువైన క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల 7.5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.

**గ్రామ, వార్డు సచివాలయాల సవరణ బిల్లు –2026**

గ్రామ వార్డు స్థాయి పాలనలో మార్పులు తీసుకువస్తూ ఈ బిల్లును ఆమోదించారు. ప్రస్తుతం ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలను ఇకపై 'స్వర్ణ గ్రామం' మరియు 'స్వర్ణ వార్డు' సచివాలయాలుగా పిలుస్తారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే ఈ మార్పు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

# ఇవి మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలు



**మొదటిపేజీ తరువాయి** – ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. దక్షిణ ఇరాన్‌లోని మినాబ్ పట్టణంలో ఉన్న 'షజ్రే తయ్యెబా' బాలికల ప్రాథమిక పాఠశాలపై జరిగిన మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మరణించారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా విషాదం కలిగించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల శిథిలాల కింద చిక్కుకుని మరణించిన ఆ 165 మంది బాలికల సామూహిక అంత్యక్రియలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం వెనుక కారణాలు ఏవైనా, ఇలాంటి మారణహోమాలు మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాలు రాబోయే తరాలకు కేవలం తీరని శోకాన్ని, వినాశనాన్ని మాత్రమే మిగుల్చు తాయని కేటీఆర్ హెచ్చరించారు.

# అమెరికా వద్ద క్షిపణి నిల్వలు తగ్గిపోతున్నాయా!



**మొదటిపేజీ తరువాయి** – అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం రోజురోజుకూ ముదురుతోంది. యుద్ధం కొనసాగుతున్న ఈ పరిస్థితుల్లో పెంటగాన్ నుంచి వచ్చిన హెచ్చరిక చర్చనీయాంశంగా మారింది. అమెరికా వద్ద రోజురోజుకూ క్షిపణి నిల్వలు తగ్గిపోతున్నట్లు పెంటగాన్ నివేదిక లీక్ అయింది. మరో 10 రోజులు ఇలాగే దాడులు కొనసాగిస్తే కీలకమైన క్షిపణుల నిల్వలు తగ్గిపోవచ్చని ఈ నివేదిక హెచ్చరించింది. ముఖ్యంగా ఇంటర్ సెప్టర్ క్షిపణులు, గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ల నిల్వలు గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ఎదుర్కోవడంలో ప్రస్తుతం ఇవి కీలక పాత్రను పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పది రోజులు దాడులు కొనసాగితే పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని నివేదికలు చెబుతున్నాయి. ఆయుధ, క్షిపణి సంపత్తిని తిరిగి పెంచుకునేందుకు అధిక ఖర్చులు భరించాల్సి ఉంటుందని ఈ నివేదిక పేర్కొంది. కీలకమైన ఆయుధాల కొరత వల్ల ఇరాన్ దాడులను తిప్పికొట్టడం అసాధ్యంగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. గత కొన్నేళ్లుగా మిత్రదేశాలైన ఇజ్రాయెల్, ఉక్రెయిన్‌లకు ఆయుధ సంపత్తిని అందిస్తుండటంతో నిల్వలు తగ్గిపోతున్నట్లు తెలిపింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటన మాత్రం మరోలా ఉంది. తమ వద్ద లెక్కలేనన్ని ఆయుధాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇరాన్ తో పోరాడటానికి కావాల్సిన ఆయుధాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక ఆయుధాలను ఇతర దేశాల్లోనూ నిల్వ చేశామని వెల్లడించారు. ఇరాన్‌పై దాడులు మరో ఐదు వారాలు లేదా అంతకంటే ఎక్కువగా కొనసాగవచ్చునని తెలిపారు.

## యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మార్చి 31 నాటికి రాఘవపూర్ లో నిర్మించిన స్త్రీ భవనాన్ని ప్రారంభించాలి**

**మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**





**మంథని, మార్చి 04 (వార్త సంధ్య) :** యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథనిలోని గంగపురి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, గౌతమి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను, టాస్క్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా టీజీఐఐసి సంస్థ ఆధ్వర్యంలో గార్మెంట్ యూనిట్ల ఏర్పాటు చేసేందుకు వీలుగా 2 ఎకరాలు కేటాయి ంచేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టాస్క్ సెంటర్ ద్వారా యువత మంచి శిక్షణ అందించేందుకు వీలుగా మంథని లో సెంటర్ ఏర్పాటు చేశామని, అవసరమైన పక్షంలో మరో భవ నానికి కూడా విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పెద్దపల్లి మండలం రాఘవ పూర్ గ్రామంలో నిర్మిస్తున్న స్త్రీ భవనం పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులు పూర్తిచేసి మార్చి 31 నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత సంతరించుకుంటున్న ఆయుర్వేద వైద్యం

**కృష్ణాజిల్లా బ్యూరో మార్చి04 వార్త సంధ్య :** వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఆయుర్వేద వైద్యం మళ్లీ ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంటుందని ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు.ఈమె ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం అనిగిళ్ళపాడు గ్రామంలో ఆయుర్వేద వైద్యులుగా పనిచేస్తున్నారు.ఈ వైద్య విధానం ప్రాధాన్యతను ఆమె వార్త సంధ్య ప్రతినిధితో పంచుకున్నారు.ఈ వైద్య విధానం శరీరం,మనసు,ఆత్మ సమన్వయాన్ని లక్ష్యంగా పెట్టుకుని సమగ్ర ఆరోగ్యాన్ని ప్రోత్స హిస్తుంది. ప్రాచీన గ్రంథాలైన చరక సంహిత,శుశ్రుత సంహిత, అష్టాంగ హృదయం లలో వివరించిన సిద్ధాంతాలు నేటికీ ప్రామాణికంగా పరిగణించబడుతున్నాయని అన్నారు. పంచ మహాభూతాలు, త్రిదోష సిద్ధాంతాలపై ఆధారపడిన ఈ విధానం ప్రకారం వాత, పిత్త, కఫ దోషాల అసమతుల్యతే వ్యాధుల మూల కారణంగా భావించబడుతుంది. అందువల్ల చికిత్సలో భాగంగా దోష సమతుల్యం, జీర్ణాగ్ని బలపరచడం, జీవనశైలి సవరణలు ప్రధాన పాత్ర పోషిస్తాయి.ఇటీవలి కాలంలో ఒత్తిడి, అసమయ భోజనం, వ్యాయామలేమి వంటి కారణాలతో జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు సహజ వైద్య విధానాల వైపు మళు తున్నారని అన్నారు. సంధివాతం, మధుమేహం ప్రారంభ దశలు, జీర్ణ సమస్యలు, చర్మవ్యాధులు, నిద్రలేమి వంటి సమస్యలలో ఆయుర్వేద చికిత్సలు ఉపశమనాన్ని కలిగిస్తు న్నాయని నిపుణులు



డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని

చెబుతున్నారు. అశ్వగంధ, తులసి, గుడూచి వంటి మూలికలు శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో, వాపు తగ్గించడంలో, మానసిక ప్రశాంతత కలిగించడంలో సహాయపడతాయని పలు పరిశోధనలు సూచిస్తున్నాయి. త్రిఫల, దశమూల, గుగ్గులు వంటి సంయోగాలు శరీరంలోని విషపదార్థాలను తొలగించడంలో మరియు మెటాబాలిజం సరిచేయడంలో దోహదపడతాయని ఆమె తెలిపారు. పంచకర్మ అనే శుద్ధి చికిత్సా విధానం ఆయుర్వేదంలో ప్రత్యేక స్థానం పొందింది. ఈ విధానాలు శరీరానికి పునరుత్తేజాన్ని అందించడమే కాకుండా దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇవి అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే చేయాలని అన్నారు..ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆయుర్వేదానికి సంస్థాగత మద్దతు పెరుగుతోంది. ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆయుష్ ఆసుపత్రులు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలునిర్వహించబడుతున్నాయి. ఆధునిక వైద్యంతో సమన్వయంగా ఆయుర్వేదాన్ని వినియోగించడం ద్వారా సమగ్ర ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని వైద్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే స్వయంగా మందులు వినియోగించడం కంటే నిపుణుల సలహాతోనే చికిత్స తీసుకోవడం అవసరమని డాక్టర్ హెచ్చరిస్తున్నారు.మొత్తంగా, రోగం వచ్చిన తరువాత చికిత్సకంటే రోగం రాకుండా జీవనశైలిని మార్చడం ఆయుర్వేదం యొక్క అసలు లక్ష్యమని డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పునీతన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పరిపూర్ణ బాలల ఆశ్రమంలో అన్నదానం




**తిరువూరు మార్చి 04 (వార్తసంధ్య) :** ఎన్.టి.ఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని స్థానిక బైపాస్ రోడ్డులో ఉన్న పరిపూర్ణ బాలల ఆశ్రమంలో పునీతన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గంపలగూడెం మండలం కానుమూరు గ్రామానికి చెందిన, విదేశాల్లో నివసిస్తున్న పునీతన్ రెడ్డి తన జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా జరపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఎన్.టి.ఆర్ జిల్లా రైతు విభాగ ఉపాధ్యక్షుడు అత్తనూరి శివారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆశ్రమాన్ని సందర్శించి చిన్నారులకు స్వయంగా ఆహారం వడ్డించి ఆశీస్సులు అందించారు. చిన్నారులతో స్నేహపూర్వకంగా మమేకమై వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు (అభి), వరలక్ష్మి పునీతన్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ, సేవాభావంతో ముందుకు వచ్చి అన్నదానం నిర్వహించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న పునీతన్ రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆశ్రమ సభ్యులు ఆకాంక్షించారు. మీ ఇళ్లలో జరిగే శుభకార్యాల సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదానం నిర్వహించాలనుకునే వారు సిరికొండ నాగేశ్వరరావును 9490061679 నంబర్‌లో సంప్రదించవచ్చు.

## సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

**స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా**

**భూసేకరణకు 5000 కోట్లు**

**జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి**

**పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా**

**ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి**

**అధికారులకు ఆదేశాలు -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**






హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)మార్చి 4: సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగా నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దలసరి అనసూయఏసితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదల శాఖా ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు.జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.

**ఆనకట్ట భద్రతా చర్యలు**

సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ (ఎం. బాగా రెడ్డి సింగూర్ ప్రాజెక్టు)పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు.ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 67 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 23 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు.ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**దీర్ఘకాలిక భద్రతా చర్యలు**

2025 ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా నీటిమట్టాన్ని తగ్గించి ప్రధాన మరమ్మత్తులు చేపట్టినట్లు ఆయన వివరించారు."సింగూర్ డ్యామ్ భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రధాన్యమైనదని ఇది ప్రజల ప్రాణాలను, జీవనోపాధిని, హైదరాబాద్ నీటి భద్రతను కాపాడుతున్నందున భద్రత ఏర్పాట్లకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని," ఆయన పునరుద్ఘాటించారు. ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

**భూసేకరణకు రూ. 5,000 కోట్లు**

రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## తిరువూరు కు కొత్త ఆర్డీఓగా శ్రీ కే. పోసిబాబు నియామకం



**తిరువూరు మార్చి 04 (వార్తసంధ్య ) :** ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు: తిరువూరు రెవెన్యూ డివిజన్‌కు కొత్త రెవెన్యూ డివిజనల్ అధికారిగా కే.పోసిబాబు ఈరోజు ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన విజయవాడలో ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. పరిపాలనా అనుభవం కలిగిన అధికారి అయిన పోసి బాబు నియామకం తిరువూరులో పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి దోహదం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు తిరువూరు ఆర్డీఓగా సేవలందించిన కుమారి కె. మాధురి ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం సెలవుపై వెళ్లారు. ఆమె పదవీకాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పోసిబాబు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా సేవలందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలియజేశారు. తిరువూరులో భూవివాదాలు, రెవెన్యూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో వేగం పెరగాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఏంఆర్టి డివిజన్‌లో ఘనంగా లైన్ మెన్ ప్రతిజ్ఞ దివస్

పాల్గొన్న ఏంఆర్టి & కన్స్ట్రక్షన్ డిఈ వెంకటేశ్వర్లు




**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 04 (వార్త సంధ్య) :** జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం రైటర్ బస్తీలో గల ఎలక్ట్రికల్ ఏంఆర్టి డివిజన్ కార్యాలయంలో లైన్ మెన్ ప్రతిజ్ఞ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏంఆర్టి & కన్స్ట్రక్షన్ డిఈ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. డివిజన్‌లో పనిచేస్తున్న లైన్ మెన్‌లతో ప్రతిజ్ఞ చేయిస్తూ, భద్రతా ప్రమాణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో పని ప్రదేశంలో భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలి, రక్షణ పరికరాలను తప్పనిసరిగా ధరించాలి, విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు కృషి చేయాలని తెలిపారు. మన బాగోగులు, ప్రతి కుటుంబ సభ్యుల రక్షణ కోసం కంటికి రెప్పలా కాపాడుతున్న తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ( ఎస్పిడిసిఎల్ ) సంస్థకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రజల కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తూ, విధి నిర్వహణను నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించి ఎటువంటి అవినీతికి పాల్పడకుండా బాధ్యతలను సురక్షితంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఇఈలు కిరణ్, సాయిరాం, మానస, ఏఈలు నరసింహారావు, దిల్షాద్ పాషా, రాము, రజియా, మౌనిక, మేఘన, జేఏఓ శేషు, ఓ & ఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కర ఘాట్ల పరిశీలించిన

**పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి**



**మంథని, మార్చి 04 (వార్త సంధ్య ) :** మంథని లోని గోదావరి నది, సుందిల్లా జలాశయాన్ని, సుందిల్లా గ్రామ శివారులోని గోదావరి సమీపంలోని పుష్కరఘాట్లను పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి బుధవారం సందర్శించారు. వచ్చే ఏడాది జరిగే పుష్కరాల నేపథ్యంలో ఘాట్ల వద్ద భక్తుల రాకపోకలు, సీసీ కెమెరాల పనితీరు, పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపులు వంటి అంశాలపై పోలీసు అధికారులతో మాట్లాడారు. భక్తులు సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో ఘాట్లను వినియోగించుకునేలా అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపొందించి పనిచేయాలని సూచించారు. గోదావరి ఖని ఏసీపీ రమేశ్, మంథని సీఐ బి. రాజు, గోదావరి ఖని సీఐ ప్రసాద్ రావు, ఎస్సై రమేష్ డీసీపీ వెంట ఉన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి , మార్చి 04( వార్త సంధ్య ) :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్ ) నో అర్హులైన వారు పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం లేదా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బిపిఎల్ కుటుంబాలలో కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 నుంచి 60 సంవత్సరాల వయసు గలవారు మరణిస్తే వారు కుటుంబానికి ఈ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ పథకానికి సంబంధించి మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇతర ఆర్థిక సహాయాలు అందకుండా ఉండాలని , అప్పుడే ఈ పథకం అమలు అవుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## అంబులెన్స్ వాహనాల కోఆర్డినేటర్లతో విస్తృత సమావేశం

**పాల్గొన్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారామ్ రాథోడ్**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 04 (వార్త సంధ్య) :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారామ్ రాథోడ్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో 102, 108 అంబులెన్స్ వాహనాల కోఆర్డినేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డా. తుకారామ్ రాథోడ్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో 102, 108 అంబులెన్స్ సేవలను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు సమయానికి తరలించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గ్రామీణ మరియు దూర ప్రాంతాల్లో కూడా అంబులెన్స్ వాహనాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆయా పరిధిలో వాహనాలను సిద్ధంగా ఉంచి గర్భిణీలు, బాలింతలు మరియు ఇతర అత్యవసర రోగులకు త్వరితగతిన సేవలు అందించాల్సిందిగా సూచించారు. 102, 108 అత్యవసర అంబులెన్స్ సేవలను నిర్వహిస్తున్న +ఎఖ జువీ=× జిల్లా కోఆర్డినేటర్లు, డిపిఎంవో మోహన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కరెంట్ కోతలతో తిరువూరు రైతుల ఇక్కట్లు




**తిరువూరు మార్చి 04 (వార్తసంధ్య) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ కోతలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా చిట్టేల గ్రామం సహా పరిసర ప్రాంతాల్లో రోజుకు కేవలం రెండు నుంచి మూడు గంటలపాటు మాత్రమే కరెంట్ సరఫరా చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వరి పంట పొట్టకు వచ్చిన కీలక దశలో ఉండగా, సమయానికి నీటి పారుదల లేక పంటలు ఎండిపోతాయేమోనన్న భయం రైతుల్లో నెలకొంది. ఈ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా అవసరం ఉన్నప్పటికీ తరచూ కరెంట్ కోతలు విధించడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.సంబంధిత సబ్ స్టేషన్‌కు ఫోన్ ద్వారా సంప్రదిస్తే "మరమ్మత్తులు జరుగుతున్నాయి" అని సమాధానం చెబుతూ సమస్యను తప్పించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ మరమ్మత్తులు ఎప్పటికి పూర్తవుతాయన్న దానిపై స్పష్టత ఇవ్వడం లేదని వారు అంటున్నారు.పంటలు చేతికొచ్చే సమయంలో ఇలాంటి విద్యుత్ అంతరాయం కలగడం వల్ల తీవ్ర నష్టాలు వాటిల్లే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సబ్ స్టేషన్‌లోని సాంకేతిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వ్యవసాయానికి అవసరమైనంత విద్యుత్ సరఫరా చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 4(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల అధినేత బాలె జయశ్రీశేఖర్ దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహిస్తూ నివేదిత వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆశీస్సులు స్వీకరించారు.అనంతరం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినిలు వృద్ధులతో కలిసి హోలీ వేడుకలను ఆనందంగా నిర్వహించారు. రంగుల సందడి మధ్య విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా,వృద్ధులు సంతోషంగా పాల్గొన్నారు. ఈ వేడుకలతో ఆశ్రమం ఆనందోత్సాహాలతో కళకళలాడింది.ఈ సందర్భంగా బాలె శేఖర్ మాట్లాడుతూ, "మా వివాహ వార్షికోత్సవాన్ని వృద్ధుల మధ్య నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. పెద్దల ఆశీస్సులు జీవితంలో మరింత స్ఫూర్తినిస్తాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాము," అని తెలిపారు.వృద్ధులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని, యువతలో సేవాభావాన్ని పెంచే విధంగా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు స్వామి, గోపాల్ రెడ్డి, రమ్య, శ్రీలక్ష్మి, సమాజ సేవకులు ఎనుగందుల రమేష్, నివేదిత వృద్ధాశ్రమ పర్యవేక్షకుడు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**99 రోజుల ప్రభుత్వ కార్యాచరణ అమలుపై ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి , మార్చి 04 (వార్త సంధ్య ) :** గ్రామీణ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 99 రోజుల ప్రభుత్వ కార్యాచరణ అమలుపై ఎంపీడీవో లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యచరణను గ్రామ స్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మార్చి 6 నుంచి 16 వరకు పెండింగ్ ఉన్న ఫైల్స్ క్లియర్ చేయాలని అన్నారు. 99 రోజుల కార్యక్రమం సంబంధించి గ్రామస్థాయిలో ఏప్రిల్ 2న సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని అంతకంటే ముందే వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నుంచి వచ్చే షెడ్యూల్ తూచా తప్పకుండా అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుదల వంటి వివిధ అంశాలను అనే అధికారులు ఫాలో కావాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాలలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం...




**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 4(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల లో భాగంగా బుధవారం రోజున ధర్మకర్తలు శ్రీ చెన్నమనేని విష్ణువర్ధన్, వంశీవర్ధన్ సారధ్యంలో స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగగా పండితులు రామకృష్ణామాచార్యులు, కళ్యాణ చార్యులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వెంకటేశ్వర భక్త భజన మండలి చేసిన భక్త గీతాలు అందర్నీ ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సేవా సమితి సభ్యులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రంగుల హరివిల్లు మధ్య
## మన్సూరాబాద్ లో ఘనంగా హోలీ వేడుకలు

**- మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 04:** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యాలయ ప్రాంగణంలో రంగుల హరివిల్లు వాతావరణంతో రంగుల హోలీ పండుగ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ఆనందోత్సాహాలతో రంగులు పూసుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను అందరితో కలిసి జరుపుకోవడం ద్వారా సమానత్వం, సోదరభావం పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ వారితో కలిసి రంగులు పూసుకోవడం ప్రత్యేకంగా ఆనందదాయకమని అన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సంతోషాన్ని పంచుకుంటూ హోలీ పండుగను మరింత సార్థకంగా మార్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, డివిజన్లోని పలు కాలనీ సంక్షేమ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు, మిత్రులు శ్రేయోభిలాషులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను
# సమర్థవంతంగా అమలు చేయాలి

**పాఠశాలలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్**




**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 04 ( వార్త సంధ్య) :** జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ముందుగా జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి (ఙూతీతీఅజవ ఙాశ్రీఅజవ) కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్‌సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత మరియు రక్షణ డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు.మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులువిత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ 99 రోజుల



కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు. మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడిపొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు . మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. వార్డు అధికారులతో మాట్లాడుతూ తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, ఆర్ అండ్ బి నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ శ్రీలత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 46 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీకి రంగం సిద్ధం!

**అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా**

**ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం**

**టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష**

**4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 4 :** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర



కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ప్లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు.ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై యంత్రాంగం దృష్టి సారించనుంది. టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. మే 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు. బస్తీల్లో మొబైల్ వెహికిల్స్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యం చేరువ చేయనున్నారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి ప్రజల్లో కల్తీ ఆహారంపై చైతన్యం తీసుకురావాలని మంత్రి సూచించారు.

## హోలీ పండుగ సౌభ్రాతృత్వానికి ప్రతీక..
## ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలి

**--టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్త**



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య,మార్చి 04:** రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త ఆకాంక్షించారు. బుధవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని నాగోల్ డివిజన్ పరిధిలోని కోఆపరేటివ్ , బ్యాంక్ కాలనీలో ఉన్న ఆయన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులతో కలిసి హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని అన్నారు. రంగులు మన మధ్య ఉన్న భేదాలను చెరిపివేసి స్నేహబంధాలను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా అందరూ కలిసి జరుపుకునే పండుగ హోలీ అని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిండాలని కోరుకున్నారు. యువత సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని, పరస్పర గౌరవ భావనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ వేడుకలలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఐవిఎఫ్ నాయకులు జిహెచ్ఎంసి సిబ్బంది అభిమానులు పాల్గొని పరస్పరం రంగులు చల్లుకుంటూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## వనస్థలిపురం తాజా మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డిని కలిసిన వివిధ కాలనీల అధ్యక్షులు మరియు కాలనీ వాసులు



**హయత్‌నగర్ ప్రతినిధి, వార్త సంధ్య,మార్చి 04:** వనస్థలిపురం డివిజన్‌కు చెందిన వివిధ కాలనీల అధ్యక్షులు మరియు కాలనీ వాసులు కలిసి వనస్థలిపురం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి నివాసాన్ని మర్యాదపూర్వకంగా సందర్శించారు. హోలీ పండుగ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాలనీలకు సంబంధించిన పెండింగ్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను వివరంగా వినిపించిన కాలనీ అధ్యక్షులు మరియు నివాసులు, వాటిని త్వరితగతిన పరిష్కరించాలనే అభ్యర్థనను తెలియజేశారు. రాగుల వెంకటేశ్వర్ రెడ్డి అందరినీ ఆత్మీయంగా స్వాగతించి, హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# కొండంత మనసు

## మానవత్వం చాటుకున్న విజయ్ దేవరకొండ

## వివాహానంతరం 44 పాఠశాలల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ప్రకటన



**హైదరాబాద్/అచ్చంపేట , మార్చి 4, ( వార్త సంధ్య ) :** సినిమా ప్రపంచంలో స్టార్‌డమ్ సంపాదించడం ఒక విషయం అయితే, సమాజంలో మనిషిగా నిలబడటం మరో విషయం. ఈ రెండింటినీ సమానంగా నిలబెట్టుకుంటూ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన యువ నటుడు విజయ్ దేవరకొండ మరోసారి తన పెద్దమనసును చాటుకున్నారు. ఇటీవల వివాహ బంధంతో ఒక్కటైన స్టార్ జంట విజయ్ దేవరకొండ రష్మిక మందన్న తమ జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన వెంటనే సమాజ సేవ వైపు అడుగులు వేయడం విశేషంగా మారింది.మార్చి 2న కుటుంబ సభ్యులతో కలిసి విజయ్ స్వగ్రామమైన తుమ్మపేటలో సాంప్రదాయబద్ధంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించిన ఈ జంట, ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని సామాజిక సేవతో మేళవించి అందరి ప్రశంసలు అందుకుంది.

### స్వగ్రామంలో ఆత్మీయ స్వాగతం

పెళ్లి అనంతరం తొలిసారిగా స్వగ్రామానికి చేరుకున్న నూతన దంపతులకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామ వీధులన్నీ పండుగ వాతావరణాన్ని తలపించాయి. సంప్రదాయ హారతులు, మంగళ వాయిద్యాలు, పూలతోరణాలతో గ్రామం మొత్తం ఉత్సాహంతో కళకళలాడింది.గ్రామ పెద్దలు, చిన్నపిల్లలు, మహిళలు, యువతఅందరూ ఈ స్టార్ జంటను చూసేందుకు పెద్దఎత్తున తరలి రావడం విశేషం. సినీ తారలుగా కాదు, తమ గ్రామం పిల్లలుగా వారిని స్వాగతించిన విధానం అక్కడి అనుబంధాన్ని ప్రతిబింబించింది.

### సత్యనారాయణ స్వామి వ్రతం సంప్రదాయానికి ప్రాధాన్యం

వివాహానంతరం దైవ దర్శనం, వ్రతం నిర్వహించడం కుటుంబ సంప్రదాయమని విజయ్ కుటుంబ సభ్యులు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా వ్రతం జరిగింది. కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులు పాల్గొని నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందించారు.సాదాసీదా వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం స్టార్ హంగులు లేకుండా ఆత్మీయతతో నిండిపోయింది. ఇది అభిమానులను మరింతగా ఆకట్టుకుంది.



### గ్రామస్తులకు పెళ్లి విందు

వ్రతం అనంతరం గ్రామ ప్రజలందరికీ ప్రత్యేకంగా పెళ్లి విందు ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వందలాది గ్రామస్థులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

### 44 పాఠశాలల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

ఈ కార్యక్రమంలో అత్యంత కీలకమైన ఘట్టం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ప్రకటన.గ్రామాభివృద్ధి మరియు విద్యా ప్రోత్సాహం లక్ష్యంగా:44 పాఠశాలల విద్యార్థులకు విద్యా సహాయం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు ఉన్నత విద్య కొనసాగించేందుకు వార్షిక న హాయం వున్నకాలు, యూనిఫామ్‌లు, ఫీజుల మద్దతు ఈ నిర్ణయం స్థానిక ప్రజలను మాత్రమే కాకుండా అభిమానులను కూడా భావోద్వేగానికి గురి చేసింది.

### అభిమానుల్లో హర్షం

సోషల్ మీడియాలో ఈ వార్త వైరల్‌గా మారింది. అభిమానులు విజయ్‌ను "రీల్ హీరో కాదు, రియల్ హీరో" అంటూ ప్రశంసిస్తున్నారు. చాలామంది ఈ నిర్ణయాన్ని ఇతర సెలబ్రిటీలకు ఆదర్శంగా అభివర్ణిస్తున్నారు.



సినీ స్టార్ నుంచి సామాజిక నాయకుడిగా విజయ్ దేవరకొండ సినీ కెరీర్‌లో విజయాలు సాధించినప్పటికీ, సమాజానికి చేయూతనివ్వాలనే ఆలోచన ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతోంది. అభిమానులు ఇప్పుడు ఆయనను కేవలం నటుడిగానే కాకుండా యువతకు స్ఫూర్తిగా చూస్తున్నారు.

### విద్యార్థుల ఆనందానికి అవధుల్లేవు

స్కాలర్‌షిప్‌ల ప్రకటనతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పలువురు తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమై తమ పిల్లల భవిష్యత్తుకు వెలుగు చూపారని కృతజ్ఞతలు తెలిపారు.

### మానవత్వం నిలిచేంత వరకు పేరు నిలుస్తుంది

సినిమాలు విజయాన్ని ఇస్తాయిఢ కానీ సేవ శాశ్వత గౌరవాన్ని ఇస్తుంది. వివాహ వేడుకను సామాజిక సేవగా మార్చిన ఈ స్టార్ జంట చర్య ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోనుంది. కొండంత స్టార్‌డమ్ ఉన్నాఢ అంతకంటే పెద్ద మనసు ఉందని మరోసారి నిరూపించిన విజయ్ దేవరకొండ నిజంగా మానవత్వానికి కొత్త అర్థం ఇచ్చారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

## 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక' విజయవంతంపై జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మార్చి 4:** మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సి.ఎస్. సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి టి .కె. శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ.ఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## నా కొడుకు పుట్టినరోజుకు కూడా నన్ను దూరం చేశారు: బాల్క సుమన్

**ఆదిలాబాద్ జైలు నుంచి విడుదలైన బాల్క సుమన్**

**తనపై రివర్స్‌లో అక్రమ కేసులు పెట్టారని మండిపాటు**

**కాంగ్రెస్ నేతల కడుపు మంట తగ్గిందని వ్యాఖ్య**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మునిసిపల్ ఎన్నికల సందర్భంగా నమోదైన కేసుకు సంబంధించి సుమన్ తో పాటు మరికొందరు నేతలు కూడా జైలు నుంచి బయటకు వచ్చారు. జైలు నుంచి విడుదలైన అనంతరం సుమన్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పోలీసులు తమపై లాఠీచార్జ్ చేయడమే కాకుండా, రివర్స్‌లో అక్రమ కేసులు పెట్టారని ఆయన మండిపడ్డారు. కేవలం 7 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్, మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. జిల్లా అధికారులు ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా, మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యక్తిగత సిబ్బందిలా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము ఎన్నడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని, తనను జైలులో పెట్టడం ద్వారా అధికార పార్టీ నాయకుల కడుపు మంట తగ్గిందని అన్నారు. హోలీ పండుగ మరియు తన కుమారుడి పుట్టినరోజున కూడా తనను దూరంగా ఉంచారని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.

## యుద్ధంలోకి జీసస్, అల్లాను లాగిన రామ్ గోపాల్ వర్మ

**అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య యుద్ధంపై వర్మ సెటైరికల్ ట్వీట్**

**ఇది జీసస్ - అల్లా మధ్య జరుగుతున్న యుద్ధం అన్న వర్మ**

**ఎవరు గెలిస్తే తాను ఆ మతంలోకి మారుతానని వ్యాఖ్య**

మధ్యప్రాచ్యంలో ముదురుతున్న యుద్ధ మేఘాలపై వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందించారు. ప్రపంచ దేశాలన్నీ యుద్ధ భయంతో వణికిపోతుంటే, వర్మ మాత్రం ఈ భయానక అంశాన్ని ఒక 'దైవిక పోరాటం'గా అభివర్ణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య జరుగుతున్న ఈ ఘర్షణను ఆయన కేవలం దేశాల మధ్య యుద్ధంగా కాకుండా, "జీసస్ - అల్లా మధ్య జరుగుతున్న యుద్ధం" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.నాస్తికుడిగా తనను తాను ప్రకటించుకునే వర్మ, ఈ యుద్ధంలో ఎవరు గెలిస్తే తాను ఆ మతంలోకి మారిపోతానంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. క్లిష్టమైన రాజకీయ పరిణామాలను కూడా తన సెటైరికల్ కోణంలో చూడటం వర్మకు వెన్నతో పెట్టిన విద్య. గతంలోనూ మతపరమైన నమ్మకాలపై ఇలాంటి సెటైర్లు వేసిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ యుద్ధ వాతావరణాన్ని కూడా వదలకుండా తన మార్క్ పోస్ట్‌తో నెట్టింట చర్చకు తెరలేపారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

## నెమలి కళ్యాణ మహోత్సవంలో ప్రోటోకాల్ వివాదం

**ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుపై వివక్షత ఆరోపణలు**




**తిరువూరు మార్చి 04 (వార్తసంధ్య) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో నెమలి శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా రాజకీయ ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదని, స్థానిక దళిత ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు అన్యాయం జరిగిందని ఆయన అనుచరులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సంప్రదాయం ప్రకారం స్థానిక ఎమ్మెల్యే స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతుండగా, ఈసారి ఆ బాధ్యతను ఎంపీ కేశినేని చిన్నీ చేపట్టాలనే ప్రయత్నం జరిగినట్లు సమాచారం. దీంతో నియోజకవర్గంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రోటోకాల్ ప్రకారం నియోజకవర్గ పరిధిలో జరిగే అధికారిక, ధార్మిక కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యేకు ప్రాధాన్యం ఇవ్వడం సాధారణంగా పాటించే విధానం. అలాంటి సందర్భంలో సంప్రదాయాన్ని పక్కన పెట్టి మార్పులు చేయడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ముఖ్యంగా దళిత వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు ప్రాధాన్యం తగ్గించారన్న అభిప్రాయం కొందరిలో వ్యక్తమవుతోంది. ఇది కేవలం ప్రోటోకాల్ అంశమా లేక సామాజిక వివక్షతకు సంకేతమా అన్న చర్చ కూడా జరుగుతోంది. ఇప్పటివరకు దళితులపై జరుగుతున్న అన్యాయాలపై పలు సందర్భాల్లో స్వరమెత్తిన నాయకుడిగా పేరుపొందిన కొలికపూడి శ్రీనివాసరావు, ఈ విషయంపై కూడా తగ్గేదేలేదని తన వర్గాలకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. నిజాయతీగా పనిచేస్తూ ప్రజల కోసం నిలబడతానని ఆయన అభిప్రాయపడినట్లు సమాచారం. పరిస్థితి తీవ్రత దృష్ట్యా పార్టీ అధిష్టానం నుంచి పిలుపు వచ్చే అవకాశముందన్న ప్రచారం కూడా సాగుతోంది. అలాంటి పరిస్థితి వచ్చినా పూర్తి వివరణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే వర్గాలు చెబుతున్నాయి. ఈ ఘటనతో తిరువూరు రాజకీయాలు మరింత చురుగ్గా మారాయి. ఇది తాత్కాలిక వివాదంగానే ముగుస్తుందా లేక భవిష్యత్తులో పెద్ద రాజకీయ పరిణామాలకు దారితీస్తుందా అన్నది వేచి చూడాల్సి ఉంది. ప్రస్తుతం మాత్రం ఈ అంశం నియోజకవర్గంలో విస్తృత చర్చకు దారి తీసింది.

## రాజమహేంద్రవరానికి పోలవరం అథారిటీ కార్యాలయం



**కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాలు**

**పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఏర్పాటైన 12 ఏళ్ల తర్వాత రాజమహేంద్రవరం తరలింపునకు ఆదేశాలు**

**ఈనెల 27న పోలవరం ప్రాజెక్టు సందర్శనకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి**

పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఏర్పాటైన పన్నెండు ఏళ్ల తర్వాత రాజమహేంద్రవరానికి తరలించేందుకు ఆదేశాలు వెలువడ్డాయి. హైదరాబాద్‌లో ఉన్న అథారిటీ కార్యాలయాన్ని వెంటనే రాజమహేంద్రవరం మార్చాలని కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు జలశక్తి శాఖ డిప్యూటీ కార్యదర్శి బీఎల్. మీనా పోలవరం అథారిటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)కి లేఖ రాశారు. చీఫ్ ఇంజినీరు, డిజైన్ డిపార్ట్‌మెంట్‌తో సహా అందరినీ హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి తరలించాలని అందులో పేర్కొన్నారు. ఈ నెల 27న కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావు పోలవరం ప్రాజెక్టు సందర్శించడానికి వస్తున్నారని తెలుస్తూ ఉండగా అప్పటిలోగా తరలించాలని భావిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి దగ్గరగా: ప్రస్తుతం రాజమహేంద్రవరం సమీపంలోని బొమ్మూరులో పోలవరం అథారిటీ కోసం ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. ఆ భవనానికి రూ.3 లక్షలు అద్దె కూడా చెల్లిస్తున్నారు. రాజమహేంద్రవరం నుంచే పోలవరం అథారిటీ చీఫ్ ఇంజినీరు రమేశ్ కుమార్ పని చేస్తున్నారు. తాజా ఆదేశాల మేరకు మిగిలిన అన్ని డిపార్ట్మెంట్లు రాజమ హేంద్ర వరం రానున్నాయి. రాజమహేంద్రవరం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి చాలా దగ్గరగా ఉంది. కార్యకలాపాలు నిర్వహించడానికి హైదరాబాద్‌లో ఎక్కడో ఉండవలసిన అవసరం లేదు. అంతేకాకుండా, పోలవరం ప్రాజెక్టు 2వ దశకు సంబంధించిన డీపీఆర్ రూపకల్పన చేయాల్సి ఉంది.

### 2వ దశకు డీపీఆర్ సిద్ధం చేయడం కీలకమైన అంశం

ఈ ప్రాజెక్టును 2 దశలుగా విభజించారు. మొదటి దశలో, +41.15 మీటర్ల ఎత్తుకు నీళ్లు నిలబెట్టేలా నిర్వహించడానికి అవసరమైన నిధులు మాత్రమే సెంట్రల్ గవర్నమెంట్ అందిస్తోంది. ఈ మేరకు వెచ్చించిన నిధులకు తగిన విధంగా ఆయకట్టు కల్పించాల్సి ఉంది. వాటి ద్వారా వ్యయం, ఫలితాలు సంతృప్తి చెందిన తర్వాత, 2వ దశలో +45.72 మీటర్ల వద్ద నీళ్లు నిలబెట్టేలా నిర్వహించడానికి పునరావాసం కోసం నిధులు ఇవ్వాల్సి ఉంది.ఈ 2వ దశకు డీపీఆర్ సిద్ధం చేయడం కీలకమైన అంశం. రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, పోలవరం అథారిటీతో సమన్వయంతో వీటిని రూపొందించాల్సి ఉంది. అదనంగా, కుడి, ఎడమ కాలువల డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల నిర్మాణం కూడా చాలా ముఖ్యమే. వాటి ప్రణాళికలను కూడా సిద్ధం చేయాల్సి ఉంది. అథారిటీ కార్యాలయం రాజమహేంద్రవరంలో ఉండటం వల్ల ఈ కార్యకలాపాల్లో సమన్వయం కూడా సులభం కానుంది.

### యాజమాన్య బోర్డును ఎప్పుడు తరలిస్తారు?

కృష్ణా నదీ యాజమాన్య బోర్డును రాష్ట్రానికి తరలించనున్నారు. ఉచిత వసతి కల్పిస్తే విజయవాడకు వస్తామని కృష్ణా బోర్డు చైర్మన్, కార్యదర్శి పేర్కొంటున్నారు. వసతి కోసం అనేక భవనాలను పరిశీలించినప్పటికీ, ఈ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. ప్రస్తుతం, హైదరాబాద్‌లోని జలసౌధలో ఉచిత వసతితో కృష్ణా బోర్డు కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

## బట్టలు గ్యాస్ స్టౌపై మరకలు సులువుగా వదలట్లేదా చిటికెలో మాయం చేసే చిట్కా ఇదిగో



వంట చేసేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు వంటగది మురికిగా మారడం షరా మామూలే. ముఖ్యంగా వంటగదిలోని గ్యాస్ స్టవ్ మురికిగా మారడం, బట్టలపై నూనె, ఇతర ఆహార మరకలు కనిపించడం సర్వసాధారణం. అయితే వీటిని డిటర్జెంట్‌తో ఎంత రుద్దినా ఒక్కోసారి మరకలు ఓ పట్టాన వదలవు. దీంతో గృహిణులు ప్రతిసారి.. మీరు ఎంత శుభ్రంగా ఉంచినా, వంట చేసేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు వంటగది మురికిగా మారడం షరా మామూలే. ముఖ్యంగా వంటగదిలోని గ్యాస్ స్టవ్ మురికిగా మారడం, బట్టలపై నూనె, ఇతర ఆహార మరకలు కనిపించడం సర్వసాధారణం. అయితే వీటిని డిటర్జెంట్‌తో ఎంత రుద్దినా ఒక్కోసారి మరకలు ఓ పట్టాన వదలవు. దీంతో గృహిణులు ప్రతిసారి వంట చేసిన తర్వాత గ్యాస్ స్టవ్‌పై పేరుగు పోయిన మురికి ఎంత శుభ్రం చేసినా వదలడం లేదని తెగ హైరానా పడిపోతుంటారు. అయితే ఈ కింది చిట్కాలను అనుసరించడం ద్వారా మరకలను సులభంగా తొలగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఎలాగంటే..

### బట్టలపై మరకలు,గ్యాస్ స్టవ్ మురికిని తొలగించడానికి ఉపయోగపడే చిట్కాలు ఇవే..

జీన్స్ నుంచి మరకలు, గ్యాస్ స్టవ్‌ల నుంచి మురికి, ఇస్త్రీ బోర్డుల నుంచి మరకలను సులభంగా ఎలా తొలగించాలో చిట్కాలను అందించే ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో మరకలు వదిలించే సింపుల్ చిట్కాలు చూసేయండి.

### ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్.. ఎప్పటి వరకంటే?

జీన్స్ మీద మరకలు ఉంటే, వాటిని స్క్రబ్ చేయడానికి డిటర్జెంట్ ఉపయోగించే బదులు, మరకలు ఉన్న ప్రదేశంలో కొద్దిగా బేకింగ్ సోడాను అప్లై చేసి, పైన సాదా కాగితాన్ని ఉంచి, ఇస్త్రీ బోర్డుతో కొద్దిగా వేడి చేయడం ద్వారా మరకను సులభంగా తొలగించవచ్చు. గ్యాస్ స్టవ్ మీద గ్రీజు లేదా ఇతర మురికి ఉంటే, దానిపై సబ్బు నీరు పోసి, స్క్రబ్బర్ తో సున్నితంగా రుద్దడం ద్వారా మురికిని తొలగించవచ్చు. ఇస్త్రీ చేసేటప్పుడు ఫాబ్రిక్ రంగు ఇస్త్రీ బోర్డుకు అంటుకుంటే, ఇస్త్రీ బోర్డును కొద్దిగా వేడి చేసి, మరకపై ఆస్ప్రిన్ టాబ్లెట్‌ను రుద్దడం ద్వారా మరకను సులభంగా తొలగించవచ్చు. ఈ చిట్కాలను అనుసరించడం ద్వారా మరకలు, ధూళిని సులభంగా తొలగించవచ్చు.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

## తల్లికి ప్రేమను చాటే అద్భుత బహుమతులు మదర్స్ డేకుబెస్ట్ గిఫ్ట్ ఐడియాలు ఇవే



ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు మించింది మనిషికి ఏదీ లేదు. ఏ తల్లి అయినా తన బిడ్డ భవిష్యత్ బాగా ఉండాలని కోరుకుంటుంది. ఈ నేపథ్యంలో మరో రెండు రోజుల్లో మదర్స్ డే జరగనుంది. ఈ మదర్స్ డే రోజున తమ తల్లులకు మరుపురాని బహుమతులు ఇవ్వాలని చాలా మంది అనుకుంటారు. ఈ నేపథ్యంలో మదర్స్ డే రోజు తల్లులకు గిఫ్ట్ ఇవ్వడానికి బెస్ట్ గిఫ్ట్ ఐడియాల గురించి ఓ సారి తెలుసుకుందాం. అమెరికా, భారతదేశం, కెనడా, యూరప్‌లోని ఎక్కువ భాగంతో సహా అనేక దేశాల్లో మే 11, 2025 ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం మే నెలలో రెండో ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ రోజును పురస్కరించుకుని పిల్లలకు తమ తల్లులకు మంచి బహుమతులు ఇస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు బడ్జెట్ ఫ్రెండ్లీ బహుమతులతోనే అమ్మను సంతోష పెట్టే బహుమతుల కోసం ఎక్కువగా ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ది బెస్ట్ 5 గిఫ్ట్ ఐడియాలపై ఓ లుక్కేద్దాం.

### డిజిటల్ ఫోటో ఫ్రేమ్

మనకు తల్లితో ఉన్న అనుబంధాన్ని ఇప్పటికే చాలా వరకు ఫొటోల్లో నిక్షిప్తం చేసుకుంటూ ఉంటాం. ఈ అన్ని ఫొటోలను కలిపి డిజిటల్ ఫ్రేమ్‌గా లేదా షేర్డ్ ఆన్‌లైన్ ఆల్బమ్‌గా తయారు చేయండి. భౌతిక ఫోటోల మాదిరిగా కాకుండా ఈ ఆన్‌లైన్ ఆల్బమ్ ఆమెతో గడిపిన సంతోష సమయాన్ని గుర్తు చేస్తూంటుంది.

### పూలుజి

మీరు మీ తల్లికి దూరంగా ఉంటే ఆమె ఉండే ప్రాంతానికి సమీపంలోని పూల వ్యాపారులు లేదా ఆన్‌లైన్ సేవల ద్వారా అదే రోజు డెలివరీ అయ్యేలా ఆమెకు ఇష్టమైన పూలతో బొకే పంపితే సర్ప్రైజింగ్ గిఫ్ట్‌లా ఉంటుంది. ఇండోర్ ప్లాంట్ లేదా ఆమెకు ఇష్టమైన రంగు పూలను ఇవ్వడం ద్వారా సంతోషపెట్టవచ్చు.

### మొబైల్ ఛార్జింగ్‌కి ఎంత విద్యుత్ ఖర్చు అవుతుందో మీకు తెలుసా..?

**ఈ-కార్ట్ గిఫ్ట్స్**

ఆమెకు ఇష్టమైన వస్తువులను అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి సైట్స్‌లో ఆర్డర్ చేసి వాటితో పాటు ఈ-గిఫ్ట్ కార్డుతో ఆమె శుభాకాంక్షలు తెలపవచ్చు. లేదా ఆమె ఇష్టమైన భోజన డెలివరీ లేదా దుస్తుల యాప్ కోసం వోచర్‌లను వెంటనే ఈ-మెయిల్ చేయడం ద్వారా ఆమెకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకునేలా చేయవచ్చు.

**వీడియో మెసేజ్**

మీ తల్లి మీకు ఎంత స్పెషల్? ఆవిడంటే మీకు ఎంత ఇష్టం అనే విషయాలను చెబుతూ ఓ లెటర్ రాసి ఆమెకు ఇవ్వడంతో పాటు వీడియో సందేశాన్ని ఆమెకు చూపండి. ఎందుకుంటే గిఫ్ట్ షాప్స్‌లో దొరికే లెటర్స్ కంటే స్వ దస్తూరితో రాసిన లెటర్‌ను ఆమెకు అపూరమైనదిగా ఉంటుంది.

**తల్లితో సమయం గడపడం**

మదర్స్ డే రోజు మొత్తం మీ సమయాన్ని మొత్తం ఆమెకే కేటాయించండి. అది ఆమెకు మరుపురాని బహుమతిగా ఉంటుంది. ఆమెతో కలిసి సినిమా చూడటం, వాకింగ్‌కు వెళ్లడం లేదా టీ లేదా కాఫీ తాగుతూ సమయం గడపాలి. ఆమెను పని చేయనివ్వకుండా ఆ రోజు పని మొత్తం మీరే చేయడానికి ప్రయత్నించడం ఉత్తమం.

## కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నారా

**ఈ చిట్కాలు పాటిస్తే మేలంటున్న నిపుణులు!**

**వంటింటి పదార్థాలతో "కొలెస్ట్రాల్" నియంత్రణ**

**గుండె ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయట**

రక్తనాళాల్లో పూడికల్ని పోగేసి, చివరికి గుండెపోటు, స్ట్రోక్‌ను తెచ్చిపెట్టే కొలెస్ట్రాల్ అంటే అందరికీ భయమే. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడానికి మన ఆహారపు అలవాట్లతో పాటు జీవనశైలి, ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం వంటివి కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉండటానికి కొన్ని చిట్కాలు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!


**ధనియాలు :** ధనియాలను వంటల్లోనే కాకుండా వైద్యంలో కూడా విస్తృతంగా ఉపయోగిస్తారు. ధనియాల నీరు లేదా వాటి సారం, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. ధనియాలలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయంటున్నారు నిపుణులు. ఇవి శరీరంలోని కొవ్వును కరిగించడానికి, గుండెను రక్షించడానికి తోడ్పడతాయని చెబుతున్నారు. వీటిని వంటల్లో లేదా కూరల్లో వాడుకోవడమే కాకుండా, ఉదయాన్నే ధనియాల నీటిని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ సులభమైన ఇంటి చిట్కా కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుందని పేర్కొంటున్నారు.

**అవిసె గింజలు :** గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పోషకాలు అవిసె గింజలలో పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు.. ముఖ్యంగా ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం (ఙూూూ) రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ (ూణూ) స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయని అంటున్నారు. అందువల్ల వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా గుండె గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని వెల్లడిస్తున్నారు.కరిగే పీచు పదార్థం పేగులలో కొలెస్ట్రాల్ శోషణను తగ్గిస్తుందంటున్నారు నిపుణులు. అలాగే ూూూ వాపును తగ్గించి రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. పొడి చేసిన అవిసె గింజలు లేదా అవిసె నూనె వాడటం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని పలు పరిశోధనల్లో తేలింది. ఈ క్రమంలో రోజువారీ ఆహారంలో స్మూతీలు, తృణధాన్యాలు లేదా బేక్ చేసిన పదార్థాలలో అవిసె గింజలను చేర్చుకోవాలని సూచిస్తున్నారు.

**ద్రాక్ష గింజల సారం :** ద్రాక్ష గింజల సారంలో 'పాలీఫెనాల్స్' అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రక్తనాళాలను సంరక్షించడమే కాకుండా గుండెకు చేదోడుగా నిలుస్తాయంటున్నారు. ద్రాక్ష గింజల సారం మొత్తం కొలెస్ట్రాల్‌ను, ూణూ ను తగ్గించగలదని చీఫ్ఆశీఖుశ్రీ ూఆఎతీఖుతీఎ శీట వీవఎఆఎఆఅవ అధ్యయనం పేర్కొంది. ఆపిల్స్, ద్రాక్ష, స్ట్రాబెర్రీలు, సిట్రస్ పండ్లు పండ్లలో పెక్టిన్ పుష్కలంగా ఉంటుంది, ఇది ూణూ తగ్గించే ఒక రకమైన కరిగే ఫైబర్ అని ఖుతీఖుతీఎ ఎఖుశ్రీష్ట ూఆఎశ్రీఅంష్టఆఅష్ట అధ్యయనం పేర్కొంది.అంతేకాకుండా, ఇది రక్తనాళాలను మరింత దృఢంగా మారుస్తుందంటున్నారు నిపుణులు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ శక్తి కొలెస్ట్రాల్ ఆక్సీకరణను తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. దీనివల్ల ధమనులు దెబ్బతినకుండా ఉంటాయని పేర్కొంటున్నారు. ద్రాక్ష గింజల సారానికి సంబంధించిన సప్లిమెంట్లను తీసుకునే వారిలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడమే కాకుండా, గుండె ఆరోగ్య సూచికలు మెరుగుపడినట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.

**గ్రీన్ టీ :** గ్రీన్ టీలో 'కాటెచిన్స్' (ఙఫవఎష్టఆఅం) అనే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి ూణూను, మొత్తం కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గిస్తాయంటున్నారు. క్రమం తప్పకుండా గ్రీన్ టీ తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు మెరుగుపడతాయని, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా, ప్రతిరోజూ చక్కెర కలపని కొన్ని కప్పుల గ్రీన్ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుందట.

**దాల్చిన చెక్క :** దాల్చిన చెక్క అనేది ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఉపయోగించే ఒక సుగంధ ద్రవ్యం. దీని సువాసనతోపాటు, దాల్చిన చెక్క కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. ఇది మొత్తం కొలెస్ట్రాల్, ూణూ,



ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో తోడ్పడుతుందంటున్నారు నిపుణులు. ఇతర ఆహార పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు, దాల్చిన చెక్క ఎణూ స్థాయిలను మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుందంటున్నారు నిపుణులు. దీనికి కారణం దాల్చిన చెక్కలో ఉండే పాలీఫెనాల్స్ కారణమట. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేసి గుండె జబ్బులకు దారితీసే వాపు, కణాల నష్టాన్ని అరికట్టడంలో సహాయపడతాయని చెబుతున్నారు. అయితే, ఏదైనా ఆరోగ్య మార్పుల కోసం దాల్చిన చెక్కను ఆహారంలో చేర్చుకునే ముందు డాక్టర్‌ని సంప్రదించడం మంచిదంటున్నారు.


**పసుపు :** పసుపు ప్రతిరోజూ పసుపు లేదా కర్కుమిన్ తీసుకోవడం వల్ల మొత్తం కొలెస్ట్రాల్, ూణూ తగ్గుతాయని చీఫ్ఆశీఖుశ్రీ ూఆఎతీఖుతీఎ శీట వీవఎఆఎఆఅవ అధ్యయనం పేర్కొంది. పసుపును రోజువారీ ఆహారంలో చేర్చుకోవచ్చు లేదా పాలు, టీ వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే, పసుపు సప్లిమెంట్లను మాత్రం కేవలం డాక్టర్ల పర్యవేక్షణలోనే తీసుకోవాలని సూచిస్తున్నారు.

**పచ్చి వెల్లుల్లి :** ప్రతిరోజూ వెల్లుల్లి తీసుకోవడం వల్ల మొత్తం కొలెస్ట్రాల్, ూణూ తగ్గుతుందని చీఫ్ఆశీఖుశ్రీ ూఆఎతీఖుతీఎ శీట వీవఎఆఎఆఅవ అధ్యయనం పేర్కొంది. ఈ తగ్గుదల గుండె సమస్యలు, స్ట్రోక్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తెలిపింది. ఈ క్రమంలో కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుకోవడానికి వెల్లుల్లిని ఆహారంగా తీసుకోవడం లేదా సప్లిమెంట్ల రూపంలో వాడటం ఒక సులభమైన మార్గమంటున్నారు నిపుణులు. వెల్లుల్లిని తాలింపుల్లో లేదా పచ్చడి రూపంలో వంటలకు సులభంగా జోడించవచ్చని చెబుతున్నారు. ఒకవేళ మీరు దీనిని పచ్చిగా తినగలిగితే, ఒక వెల్లుల్లి రెబ్బను నలిపి, దానిని తినడానికి ముందు రెండు నిమిషాల పాటు పక్కన పెట్టాలని సూచిస్తున్నారు.

## సింధూరం స్వచ్ఛమైనదో నకిలీదో గుర్తించేదెలా అసలు ఎలా తయారు చేస్తారంటే



కాదేదీ కల్తీకి అనర్హం అన్న సామెతను సార్ధకం చేస్తూ దేశంలో అనేక వస్తువులు, నిత్యవసర వస్తువులు, తినే ఆహారం అన్నింటిలోనూ కల్తీకి తెగబడుతున్నారు కొందరు కేటుగాళ్లు. పాలు, పెరుగు, జున్ను, పండ్లు, కూరగాయలు, ఉప్పు, పప్పు, వంటనూనెలు ఇలా ఒక్కటేమిటీ.. ఈ కలికాలంలో ప్రతిదీ కల్తీమయమే. అరటి, మామిడి, బొప్పాయి వంటి పండ్లు, తియ్యటి చక్కెరలో కెమికల్స్, బెల్లం రంగు, రుచి రావడం కోసం కూడా రసాయనాలు వాడుతున్నారు. చివరకు ఆడవాళ్లు నుదుటన ధరించే సింధూరంలోనూ కల్తీ ఉంటుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మార్కెట్లో నకిలీ సిందూరం దొరుకుతుండటంతో మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అసలు, నకిలీ సిందూరాలను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి.ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళు ్ళ చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే. ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే.ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు. ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు.అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది. అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది.సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు. సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు.



## ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు గోరువెచ్చని నీళ్లు తాగితే మీ లైఫ్‌లో సరికొత్త చాప్టర్ మొదలైనట్లే



చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలని పదేపదే చెబుతుంటారు. నిజంగా.. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగడం ఓ మంచి అలవాటు. అందుకే చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని పదేపదే చెబుతుంటారు. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? అవును. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తాయట. ఆయుర్వేదం నుంచి సైన్స్ వరకు ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరమని చెబుతుంది. కాబట్టి ఉదయం నిద్రలేచిన తర్వాత గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావాలు ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం..

### ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

**జీర్ణవ్యవస్థ బాగుంటుంది**

ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. ఇది పేగు కండరాలను కూడా సడలిస్తుంది.

**విషాన్ని తొలగిస్తుంది**

ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరం పూర్తిగా నిర్విషీకరణ చెందుతుంది. ఈ నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి, శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది నిమ్మకాయ, తేనె కలిపి తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియకు మరింత సహాయపడుతుంది.

**ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్.. ఎప్పటి వరకంటే?**

**జీవక్రియను పెంచుతుంది**

మీరు బరువు తగ్గాలనుకుంటే ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, కేలరీలు వేగంగా కరుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుందని వైద్యులు అంటున్నారు. శరీరం చురుగ్గా ఉంటుంది కూడా.

**రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది కండరాలపై ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

**చర్మ కాంతి పెరుగుతుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరిచి మేలు చేస్తుంది. దాని ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. అంతేకాకుండా గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

**గమనిక:**

ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# బంగారం ధరలు ఢమాల్



బంగారం ధరలపై గుడ్ న్యూస్. పశ్చిమాసియా దేశాల్లో వార్ పసిడి ప్రియులకు కలిసి వస్తోంది. ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయెల్ తో కలిసి చేసిన దాడితో డాలర్ బలం పుంజుకుంది. ట్రంప్ వార్నింగ్ కూడా తోడవడంతో మార్కెట్లో డాలర్ ఆధారిత ఆస్తుల వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపారు. దీంతో పసిడి ధరలు తగ్గుముఖం పట్టాయి. గత మూడు రోజుల నుంచి బంగారం ధరలు ప్రతి రోజూ తగ్గుతూ వస్తున్నాయి. అయితే ఈ తగ్గుదల తాత్కాలికమేనని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరలు వచ్చే రోజుల్లో భారీగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఏకంగా రూ. 3 లక్షలు దాటినా ఆశ్చర్యపోనవసరం లేదని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి కారణం అంతర్జాతీయంగా పరిస్థితులు మరింత ఆందోళనకరంగా మారే అవకాశాలున్నాయని భావించడమే.. ఈ రోజు మనం చూసుకున్నట్లయితే బంగారం ధరలు భారీగా తగ్గి పసిడి ప్రియులకు ఊరట కలిగించాయి. మార్చి 4, బుధవారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము ధర రూ.311 తగ్గి రూ.16,451 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.285 తగ్గి రూ.15,080 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.234 తగ్గి రూ.12,338 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర 31,100 తగ్గి రూ.16,45,100 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.28,500 తగ్గి రూ. 15,08,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.23,400 తగ్గి రూ.12,33,800 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.3,110 తగ్గి రూ.1,64,510 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,850 తగ్గి రూ.1,50,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,340 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది. విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.3,110 తగ్గి రూ.1,64,510 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,850 తగ్గి రూ.1,50,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,340 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,65,820 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,52,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,31,000 గా నమోదైంది. 10 గ్రాములు బంగారం ధర రూ. 3 లక్షలకు చేరబోతోంది.. సంచలన అంచనాను విడుదల చేసిన క్రిస్ వుడ్.. ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.3,110 తగ్గి రూ.1,64,510 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,850 తగ్గి రూ.1,50,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,340 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 1,64,660 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,50,950 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,23,530 గా నమోదైంది. ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,64,560 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల ధర రూ.1,50,850 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,23,430 గా నమోదైంది. మీ ఏరియాలో బంగారం ధరలు తెలుసుకోవాలనుకుంటే ఈ లింక్ మీద క్లిక్ చేసి తెలుసుకోవచ్చు బెంగళూరు నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.3,110 తగ్గి రూ.1,64,510 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,850 తగ్గి రూ.1,50,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,340 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది. కలకత్తా నగరంలో ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.3,110 తగ్గి రూ.1,64,510 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,850 తగ్గి రూ.1,50,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,340 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది. విశాఖ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.3,110 తగ్గి రూ.1,64,510 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,850 తగ్గి రూ.1,50,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2,340 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది.

# వార్ ఎఫెక్ట్- భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 1700 పాయింట్లు డౌన్
### దేశీయ స్టాక్ మార్కెట్లపై ఇరాన్
### ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం



పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం భారత స్టాక్ మార్కెట్‌పై భారీగా పడింది. బుధవారం దేశీయ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. పశ్చిమాసియా ఉద్రిక్తత ప్రభావం ఎలా ఉంటుందో అనే భయంతో మదుపర్లు జాగ్రత్త పడుతున్నారు. ఎర్లీ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1,700 పాయింట్లకి పైగా పడిపోయి 78,550 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ 500 పాయింట్లకి పైగా కోల్పోయి 24,340 స్థాయికి చేరింది. ఆ తర్వాత సెన్సెక్స్ 1400 పాయింట్ల పైగా తగ్గగా, నిఫ్టి 400 పాయింట్లకు తగ్గింది. నిఫ్టీ సూచీలో ఇన్ఫోసిస్, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. లార్సెన్, టాటా స్టీల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి.మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లు కూడా భారీ నష్టాల్లో ఉన్నాయి. మంగళవారం అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్లు కూడా అదే విధంగా ఉన్నాయి. దక్షిణ కొరియా మార్కెట్లు భారీగా పతనమవుతున్నాయి. దక్షిణ కొరియా సూచీ కోస్పి 11.3 శాతం పతనమైంది.

#### జీవనకాల కనిష్ఠానికి రూపాయి విలువ

అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 69 పెసలు తగ్గి 92.18 మార్క్ వద్ద కొనసాగుతోంది.

#### సోమవారం కూడా నష్టాలే

హోలీ పండుగ సందర్భంగా స్టాక్ మార్కెట్లకు సెలవు. సోమవారం కూడా స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. ఉదయం భారీ నష్టాలు నమోదైనా, చివరికి కొంతవరకు కోలుకున్నాయి. సెన్సెక్స్ 1,048 పాయింట్లు (1.29శాతం) కోల్పోయి 80,238 వద్ద, నిఫ్టీ 312 పాయింట్లు (1.24శాతం) పడిపోయి 24,865 ముగిశాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ముడి చమురు ధరలు భారీగా పెరగడం కారణమైంది.

#### మూడు ప్రధాన ప్రమాదాలు: అజయ్ బగ్గ

ఇరాన్‌అమెరికా ఘర్షణ భారత మార్కెట్లపై మూడు ప్రధాన ప్రభావాలు చూపే అవకాశం ఉందని ప్రముఖ ఆర్థిక నిపుణులు అజయ్ బగ్గా తెలిపారు. 'మొదటది హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయబడటంతో చమురు ధరలు పెరగడం. రెండోది గల్ఫ్ ప్రాంతంలో ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ప్రభావం, షిప్పింగ్ మార్గాలు-సరఫరా గొలుసులు అంతరాయం చెందడం వల్ల భారత ఎగుమతిదారులకు నష్టం. మూడోది పశ్చిమాసియాలో పని చేసే సుమారు 90 లక్షల భారతీయుల జీవనోపాధి, వారి రెమిటెన్స్‌పై ముప్పు. ఈ మూడు అంశాలపై స్పష్టత ఇంకా లేదు. ఇరాన్ కొత్త నాయకత్వం చర్చలకు తిరిగి రావడం, హర్మూజ్ మార్గాన్ని తెరవడం, గల్ఫ్ దేశాలపై దాడులు నిలిపివేయడం వంటి జరిగితే మేలు' అని బగ్గ తెలిపారు.

#### గ్లోబల్ మార్కెట్లలోనూ నష్టాలే

మంగళవారం ప్రపంచ ఆర్థిక మార్కెట్లు నష్టాల్లో ఉన్నాయి. పశ్చిమాసియాలో ఇంధన సరఫరాల్లో అంతరాయం ఏర్పడే భయంతో షేర్లు, బాండ్లు ప్రపంచవ్యాప్తంగా పడిపోయాయి. ముడి చమురు ధరలు సుమారు 5 శాతం పెరిగాయని హెచ్‌డీఎస్ సెక్యూరిటీస్ ప్రైమ్ రీసెర్చ్ హెడ్ దేవర్ష్ వకీల్ తెలిపారు. యూరోపియన్ హోల్‌సేల్ నేచురల్ గ్యాస్ ధరలు 40 శాతం వరకు ఎగబాకాయని అన్నారు. అమెరికాఇజ్రాయెల్ఇరాన్ మధ్య దీర్ఘకాలిక ఉద్రిక్తతలు కొనసాగితే, భారత్‌పై కరెంట్ ఖాతా లోటు, ద్రవ్యోల్బణం, రూపాయి స్థిరత్వంపై ఒత్తిడి పెరుగుతుందని వకీల్ హెచ్చరించారు. చమురు ధరల పెరుగుదల వల్ల దిగుమతి బిల్లు పెరిగి, రూపాయి బలహీనమై, విదేశీ పెట్టుబడులు బయటకు వెళ్లే ప్రమాదం ఉందని తెలిపారు. పరస్పర దాడులతో పశ్చిమాసియా రోజురోజుకు అట్టుడుకుతోంది. మరోవైపు ప్రపంచ ఇంధన జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. ఆ జలసంధి నుంచి ఏ నౌక వెళ్లిన ధ్వంసం చేస్తామని ఇరాన్ బెదిరించింది. 700కుపైగా నౌకలు ఆగిపోయాయి. ఇక భారత్ చమురు అవసరాల్లో 85 శాతం దిగుమతులే ఉన్నాయి. ఇంకా ఈ యుద్ధం ఎన్ని రోజులు కొనసాగుతాయో తెలియకపోవడంతో మదుపర్లను అనిశ్చితిలోకి నెట్టేస్తున్నాయి. భారత్‌లో ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధిపై ఈ ప్రభావం గురించి ఆందోళనలు నెలకొన్నాయి.

# పశ్చిమ ఆసియా సంక్షోభం ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని ఇప్పుడే చెప్పలేం

### పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం
### ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్న ఉద్రిక్తతలు
### ఆర్థిక వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు




పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న యుద్ధ ఉద్రిక్తతలు ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ యుద్ధ ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఎంత మేరకు పడుతుందన్న దానిపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మంగళవారం కీలక కామెంట్స్ చేసింది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను అత్యంత నిశితంగా గమనిస్తున్నట్లు పేర్కొంది. అయితే, ఈ యుద్ధం వల్ల కలిగే ఆర్థిక నష్టాన్ని ఇప్పుడే అంచనా వేయడం సాధ్యం కాదని అభిప్రాయపడింది. ఉద్రిక్తతల వల్ల వాణిజ్యం, ఆర్థిక కార్యకలాపాల్లో అంతరాయాలు, ఇంధన ధరల పెరుగుదల, మార్కెట్లలో అస్థిరతను తాము గమనించినట్లు పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితి అత్యంత వేగంగా మారుతోందని, ఇది ఇప్పటికే అనిశ్చితిలో ఉన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత ఇబ్బందుల్లోకి నెట్టినట్లు ఐఎంఎఫ్ స్పష్టం చేసింది. ఈ యుద్ధం ఎంత కాలం కొనసాగుతుందనే దానిపై ఎంత నష్టం జరుగుతుందనేది ఆధారపడి ఉంటుందని పేర్కొంది. ఇప్పటికే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు పశ్చిమ ఆసియాలో అస్థిరత ఏర్పడటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణానికి దారితీసే అవకాశం ఉంది. ఎర్ర సముద్రం, ఇతర కీలక జలమార్గాల ద్వారా జరిగే సరుకు రవాణాకు ఆటంకాలు కలుగుతున్నాయని ఐఎంఎఫ్ తన నివేదికలో చెప్పింది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగి, సరఫరా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు, ఆర్థిక సంస్థలు ఈ పరిణామాల పట్ల ఆందోళన చెందుతున్నాయి. పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల వైపు మళ్లుతుండటంతో ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితి నెలకొంది.

#### ఇంధన భద్రతపై భారత్ ధీమా!

భారతదేశం తన అవసరాల కోసం ముడి చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడుతున్న నేపథ్యంలో, ఈ సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం తీవ్ర పడనుంది. అయితే ఈ అంశంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ స్పష్టత ఇచ్చారు. భారతదేశం వద్ద ప్రస్తుతం వ్యూహాత్మక నిల్వలతో కలిపి సుమారు 8 వారాలకు సరిపడా ముడి చమురు, ఇతర పెట్రోలియం ఉత్పత్తుల నిల్వలు ఉన్నాయని చెప్పారు. ఇందులో పెట్రోల్, డీజిల్ మాత్రమే కాకుండా విమాన ఇంధనం కూడా తగినంత మొత్తంలో ఉందని స్పష్టం చేశారు. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధిలో అస్థిరత ఏర్పడితే సరఫరా ఆగిపోతుందనే ఆందోళనల నడుమ భారత్ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ప్రస్తుతం భారత చమురు దిగుమతుల్లో కేవలం 40శాతం మాత్రమే ఈ జలసంధి ద్వారా వస్తున్నాయి. మిగిలిన 60శాతం చమురు రష్యా, అమెరికా, ఇతర ఆఫ్రికన్ దేశాల నుంచి వేరే మార్గాల ద్వారా చేరుతోంది. ఈ ఉద్రిక్తతలు ఉన్నన్ని రోజులు ఇతర మార్గాల ద్వారా ఎగుమతులను పెంచుకునే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న చమురు నిల్వలను, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలను నిమిష నిమిషం పర్యవేక్షిస్తుంది. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ, దేశీయంగా ధరలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి హర్దీప్ సింగ్ పూరీ హామీ ఇచ్చారు. భారత చమురు కంపెనీలు ఇప్పుడు భౌగోళికంగా చాలా ప్రాంతాల నుంచి చమురును కొనుగోలు చేస్తున్నాయి. ఇది ఒకే ప్రాంతంపై ఆధారపడటాన్ని తగ్గించింది. దీనివల్ల మధ్యప్రాచ్యంలో ఏవైనా తాత్కాలిక సరఫరా అంతరాయాలు ఏర్పడినా, దేశం వాటిని సమర్థవంతంగా ఎదుర్కోగలదని భారత్ నమ్ముతోంది. అయితే, భారతదేశం గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని, తన వ్యూహాత్మక నిల్వలను పెంచుకోవడం, దిగుమతులను విభిన్న దేశాల నుంచి సేకరించడం ద్వారా ఒక సురక్షితమైన స్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది.

## 72 రోజుల వ్యాలిడిటీతో బీఎస్ఎన్ఎల్ కొత్త ప్లాన్.

### బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న రూ. 485 ప్రీపెయిడ్ ప్లాన్
### 72 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 2.5 జీబీ డేటా
### అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత వాయిస్ కాల్స్




ప్రైవేట్ టెలికాం సంస్థలైన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్-ఐడియాలకు గట్టి పోటీ ఇచ్చేందుకు ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సిద్ధమైంది. ఈ క్రమంలో తన కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ప్లాన్లను బీఎస్ఎన్ఎల్ అందిస్తోంది. రూ. 500 లోపు ధరలో ఎక్కువ వ్యాలిడిటీ కోరుకునే వారిని లక్ష్యంగా చేసుకుని రూ.485 ప్రీపెయిడ్ ప్లాన్‌ను అందుబాటులో ఉంచింది. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకున్న వినియోగదారులకు 72 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ కాలంలో అపరిమిత లోకల్, ఎస్టీడీ వాయిస్ కాల్స్‌తో పాటు రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా పొందవచ్చు. డేటా విషయానికొస్తే, ఈ ప్లాన్ కింద రోజుకు 2.5జీబీ డేటాను వినియోగించుకోవచ్చు. అయితే ఈ ఆఫర్ వ్యాలిడిటీ ఉన్నంత వరకు అపరిమిత కాల్స్ పొందవచ్చు. ఈ ఆఫర్ ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని సంస్థ తెలిపింది.

## బెంగళూరు స్టార్టప్ సంచలనం
## 'బజార్‌నౌ'లోకి భారీగా వస్తున్న పెట్టుబడులు!





భారతదేశంలో క్విక్ కామర్స్ రంగం ఇప్పుడు ఊహించని వేగంతో దూసుకుపోతోంది. నిత్యావసర వస్తువుల నుంచి కూరగాయల వరకు ఏది కావాలన్నా నిమిషాల్లో ఇంటి ముందుకు వచ్చేస్తున్నాయి. ఈ పోటీలో ఇప్పుడు కొత్తగా బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న 'బజార్‌నౌ' అనే స్టార్టప్ హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం, ఈ స్టార్టప్ సుమారు 9 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 82 కోట్లు) నిధులను సేకరించడానికి చర్చలు జరుపుతోంది. దిగ్గజ ఇన్వెస్టర్ల మద్దతు ఈ ఫండింగ్ రౌండ్‌లో ప్రముఖ వెంచర్ క్యాపిటల్ సంస్థ ప్రధాన పాత్ర పోషించనుందని తెలుస్తోంది. వీరితో పాటు ఆంట్లర్, వైట్‌బోర్డ్ క్యాపిటల్ వంటి సంస్థలు కూడా ఈ పెట్టుబడులలో భాగస్వామ్యం పంచుకోనున్నాయి. క్విక్ కామర్స్ రంగంలో నమ్మశక్యం కాని వృద్ధి ఉండటంతో, ఇన్వెస్టర్లు ఇలాంటి కొత్త స్టార్టప్‌లపై గట్టి నమ్మకం ఉంచుతున్నారు. ముఖ్యంగా స్టార్టప్ హబ్ అయిన బెంగళూరు నుంచి వస్తున్న ఇలాంటి వినూత్న ఆలోచనలకు పెట్టుబడిదారులు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. జెప్టో మాజీ ఉద్యోగుల సరికొత్త ప్రయాణం బజార్‌నౌ స్టార్టప్‌ను జనవరి 2026లో ప్రియాన్షు జైన్, అర్జున్ హరీష్ , తరిత్మే మండల్ అనే ముగ్గురు యువకులు ప్రారంభించారు. వీరు గతంలో జెప్టో వంటి పెద్ద కంపెనీలలో కీలక బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఉన్నవారు. క్విక్ కామర్స్ రంగంలోని లోతుపాతులు తెలిసిన వారు కావడంతో, చాలా తక్కువ సమయంలోనే వీరు ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించగలిగారు. ప్రస్తుతం బెంగళూరులోని ఎంపిక చేసిన ప్రాంతాల్లో మాత్రమే ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. విస్తరణ దిశగా అడుగులు ప్రస్తుతం సేకరిస్తున్న 9 మిలియన్ డాలర్ల నిధులతో తమ డార్క్ స్టోర్ నెట్‌వర్క్‌ను 18కి పెంచాలని బజార్‌నౌ లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం ఒకే నగరానికి పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా పన్నెండకంటే ఎక్కువ నగరాలకు తమ సేవలను విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. బ్లింకిట్, స్విగ్గి ఇన్‌స్టామార్ట్ , జెప్టో వంటి దిగ్గజాలు ఉన్నప్పటికీ, తమదైన మార్క్ వేయడానికి బజార్‌నౌ సిద్ధమవుతోంది. పెరుగుతున్న క్విక్ కామర్స్ క్రేజ్ భారతదేశ క్విక్ కామర్స్ మార్కెట్ 2024లో 6.1 బిలియన్ డాలర్లుగా ఉంటే, 2030 నాటికి అది 40 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. అంటే సాధారణ ఈ-కామర్స్ కంటే ఇది రెట్టింపు వేగంతో పెరుగుతోంది. కేవలం కిరాణా సామాగ్రి మాత్రమే కాకుండా, ఫ్యాషన్ , ఇతర విభాగాల్లో కూడా క్విక్ డెలివరీ మోడల్ విస్తరిస్తోంది. ఇలాంటి తరుణంలో బెంగళూరు(దీవఅస్త్రుశ్రీబతీబ) లాంటి నగరాల్లో పెరుగుతున్న డిమాండ్‌ను అందిపుచ్చుకోవడానికి బజార్‌నౌ లాంటి స్టార్టప్‌లు సిద్ధంగా ఉన్నాయి. హైదరాబాద్, పూణే వంటి నగరాల్లో కూడా ఇలాంటి క్విక్ కామర్స్ సంస్థలకు ఆదరణ పెరుగుతుండటంతో, రానున్న రోజుల్లో డెలివరీ రంగంలో పోటీ మరింత ఆసక్తికరంగా మారనుంది.

## రికార్డు స్థాయిలో కుప్పకూలిన రూపాయి విలువ

### పశ్చిమాసియా దేశాల వార్ దెబ్బకు డాలర్ విలువ పైపైకి



ఇరాన్ యుద్ధ ఉద్రిక్తత కారణంగా అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి పడిపోయింది. బుధవారం ఉదయం అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 92.0550 రూపాయల కొత్త కనిష్ట స్థాయికి చేరుకుంది. గతంలో జనవరిలో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 91.9875 కనిష్ట స్థాయికి పడిపోయింది. ఇప్పుడు రూపాయి ఆ స్థాయి కంటే దిగువకు పడిపోయి, దాని మునుపటి రికార్డును బద్దలు కొట్టింది. ముడి చమురు ధరలు పెరగడం, సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపడం మరియు మధ్యప్రాచ్య సంఘర్షణలు ఈ క్షీణతకు కారణాలు. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తగ్గే వరకు ఒత్తిడి కొనసాగుతుందని, రూపాయి విలువ తగ్గుతుందని విశ్లేషకులు అంటున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడి, మరియు గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతను పెంచాయి. ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసింది. దీని వలన ముడి చమురు సరఫరాకు అంతరాయం కలిగింది. ఈ సందర్భంలో, ముడి చమురు ధర అనేక రెట్లు పెరిగింది. మధ్యప్రాచ్య యుద్ధం ప్రపంచ స్టాక్ మార్కెట్లను కుప్పకూల్చింది మరియు డాలర్‌ను బలోపేతం చేసింది. ముడి చమురు ధరలు బ్యారెల్‌కు దాదాపు వి85కి పెరగడంతో, భారతదేశం వంటి చమురు దిగుమతి చేసుకునే దేశాలకు నష్టాలు పెరిగాయి. దీని ఫలితంగా రూపాయి విలువ తగ్గింది. 2026లో ఇప్పటివరకు రూపాయి విలువ 2 శాతానికి పైగా పడిపోయింది, ఇది అత్యంత చెత్తగా పనిచేసే అభివృద్ధి చెందుతున్న మార్కెట్ కరెన్సీలలో ఒకటిగా నిలిచింది. భారీ నష్టాలతో ప్రారంభమైన భారత స్టాక్ మార్కెట్..రూ. 9 లక్షల కోట్ల నష్టం.. సెన్సెక్స్, నిఫ్టీ పతనం.. గత నెలలో అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం నుండి విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరగడంతో రూపాయి స్వల్పంగా కోలుకుంది. కానీ మధ్యప్రాచ్య వివాదం వ్యాపించడంతో ఉపశమనం స్వల్పకాలికం. ఇంతలో, భారత స్టాక్ మార్కెట్ కూడా బాగా పడిపోయింది. ప్రారంభ సెషన్‌లో సెన్సెక్స్ 1,600 పాయింట్లకు పైగా పడిపోయింది, నిఫ్టీ 24,400 కంటే తక్కువకు పడిపోయింది. తీబజూవవ విలువ తగ్గితే, డాలర్లు కొనడానికి మరియు వస్తువులను దిగుమతి చేసుకోవడానికి భారతదేశం ఎక్కువ రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. దీని వలన భారతదేశానికి అదనపు ఖర్చులు వస్తాయి. ఇది స్టాక్ మార్కెట్‌పై కూడా చాలా ఒత్తిడిని కలిగించింది.




# 'పెద్ది' రన్‌టైమ్‌పై క్లారిటీ.. ఆ వార్తలన్నీ పుకార్లేనన్న చిత్ర యూనిట్!

రామ్‌చరణ్, బుచ్చిబాబు కాంబోలో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'పెద్ది' గురించి సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లకు చిత్ర యూనిట్ చెక్ పెట్టింది. సినిమా నిడివి విషయంలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ అధికారికంగా క్లారిటీ ఇచ్చింది. గత కొన్ని రోజులుగా పెద్ది సినిమా నిడివి 3 గంటలకు పైగా ఉంటుందని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే. ఈ విషయంపై టీమ్ స్పందిస్తూ.. 'ప్రస్తుతానికి ఫస్టాఫ్ ఎడిటింగ్ మాత్రమే పూర్తయింది. సెకండ్ హాఫ్ షూటింగ్ ఇంకా కొనసాగుతోంది. అలాంటప్పుడు నిడివి గురించి వస్తున్న వార్తల్లో నిజం లేదు' అని స్పష్టం చేసింది. సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఎడిటింగ్ టేబుల్ మీద ఉన్నప్పుడు ఇలాంటి పుకార్లను నమ్మవద్దని కోరింది.

# అబుదాబిలో చిక్కుకున్న ఈషా గుప్తా.. మూడు రోజుల తర్వాత ఢిల్లీ చేరుకున్నట్టు పోస్ట్



మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు తారస్థాయికి చేరడంతో అంతర్జాతీయ విమాన రాకపోకలకి ఆటంకం ఏర్పడింది. ఇరాన్ లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన క్షిపణి దాడుల నేపథ్యంలో పలు దేశాలు ఎయిర్‌స్పేస్‌ను మూసివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటి ఈషా గుప్తా అబుదాబిలో చిక్కుకుపోయి, మూడు రోజుల తర్వాత మార్చి 2న సురక్షితంగా ఢిల్లీకి చేరుకుంది. ఇంటికి చేరిన అనంతరం ఆ అనుభవాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఫిబ్రవరి 28న నేను ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాను. మధ్యాహ్నం ఒకటిన్నర ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్‌ను మూసివేశారు. చుట్టూ గందరగోళం.. ఏం జరుగుతుందో ఎవరికీ స్పష్టంగా తెలియని పరిస్థితి అని ఈషా తెలిపారు. కొద్ది సేపటికే క్షిపణి దాడుల వార్తలు రావడం ప్రారంభమయ్యాయని, తర్వాతి క్షణంలో ఏం జరుగుతుందో తెలియని భయానక పరిస్థితి నెలకొన్నదని ఆమె పేర్కొన్నారు. అక్కడున్న వారు తమ కుటుంబ సభ్యులతో ఫోన్లలో మాట్లాడుకుంటూ, ఒకరినొకరు ఓదార్చుకుంటూ గడిపారు. ఆ మూడు రోజులు నిజంగా మానసికంగా చాలా కష్టంగా అనిపించాయి అని చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఈషా గుప్తా ప్రశంసించారు. ఎయిర్‌పోర్టులో చిక్కుకున్న ప్రయాణికులకు ప్రత్యేకంగా భోజనం, తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేసినట్లు ఆమె వెల్లడించారు. నేను చెక్-ఇన్ పూర్తి చేయకముందే ఎయిర్‌పోర్ట్ మూసివేయడంతో తిరిగి అబుదాబిలోని హోటల్‌కు వెళ్లాను. అక్కడి సిబ్బంది ముఖాల్లో భయం కనిపించినా, ప్రయాణికులకు ఎక్కడా ఒత్తిడి కలగకుండా ఎంతో సమర్థంగా పనిచేశారు అని ఈషా పేర్కొన్నారు. ఇక ఈషా గుప్తాతో పాటు దుబాయ్‌లో తమిళ స్టార్ అజిత్ కుమార్, టాలీవుడ్ నటుడు మంచు విష్ణు, నటి సోనాల్ చౌహన్, బాలీవుడ్ నటి నర్గీస్ ఫక్రీ, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కూడా చిక్కుకుపోయినట్లు సమాచారం. ఈషా సురక్షితంగా భారత్ చేరుకోవడంతో అభిమానులు ఊపిరిపీల్చుకున్నప్పటికీ, మిగిలిన వారంతా సురక్షితంగానే ఉన్నారనే అధికారిక సమాచారం కోసం ఎదురు చూస్తున్నారు.



# అడల్ట్ కంటెంట్ ఉన్నా.. ఫ్యామిలీతో చూడొచ్చు..

యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా రాబోతున్న చిత్రం 'సువర్ణ టెక్స్టైల్స్'. శివకుమార్ రామచంద్రవరపు, డిబోరా డోరిస్ ఫెల్, రాజశేఖర్ అనింగి, విక్రమాదిత్య డాంబర్ ప్రధాన పాత్రల్లో ప్రశాంత్ నామిని రచన దర్శకత్వంలో తెరకెక్కుతోంది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను దర్శకుడు వేణు ఉడుగుల రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా హీరో శివకుమార్ మాట్లాడుతూ.. ''సువర్ణ టెక్స్టైల్స్'లో నన్ను హైటెక్ సిటీ వీధుల్లో నైటీ వేసుకుని పరిగెత్తించాడు. మంచి జీల్ ఉన్న దర్శకుడు ప్రశాంత్ నామిని.ఎంతో ప్యాషన్‌తో సినిమా తీశాడు. కచ్చితంగా నచ్చుతుంది. యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. టీజర్ చూసారుగా ఎవరిని డిజప్పాయింట్ అయితే చేయదు' అన్నారు.దర్శకుడు వేణు ఉడుగుల మాట్లాడుతూ.. టీజర్ చాలా బాగుంది. టీజర్ ఎలా ఉందో సినిమా కూడా అలానే తీస్తే మాత్రం అందరూ మాట్లాడుకునే సినిమా అవుతుంది. ఈ సినిమాతో ప్రశాంత్ నామిని ఓ మంచి దర్శకుడు అవుతాడని చెప్పుకొచ్చారు. దర్శకుడు ప్రశాంత్ నామిని మాట్లాడుతూ... ఇదొక కొత్త జానర్. కొంత అడల్ట్ కంటెంట్ ఉన్నా... ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ సినిమా ఇది అని ముగించారు.


# నేను ఎవరికీ సపోర్ట్ చేయడం లేదు



ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా పుణ్యమా అని సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాల గురించి రకరకాల వార్తలు పుట్టుకొస్తున్నాయి. ముఖ్యంగా కొందరు యూట్యూబర్లు కేవలం వ్యూస్ కోసం సెలబ్రిటీల ఆస్తుల గురించి, వారి వ్యక్తిత్వం గురించి థంబ్‌నెయిల్స్ పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు.తాజాగా ఇటువంటి చేదు అనుభవం సీనియర్ నటుడు తనికెళ్ల భరణికి ఎదురైంది. గత కొన్ని రోజులుగా యూట్యూబ్‌లో తనికెళ్ల భరణి ఆస్తులకు సంబంధించిన వీడియోలు విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. తనికెళ్ల భరణి (ఎజీనితిఎవశ్రీశ్రీజీ ఃష్ఠజీతీజీనితి)ఆస్తులు చూస్తే మైండ్ పోవాల్సిందే అనే రేంజ్‌లో ప్రచారం మొదలైంది. ఆయన ఇంటి ముందు అరడజను ఖరీదైన కార్లు ఉన్నాయని, కోట్లలో ఆస్తులు ఉన్నాయని కొందరు వార్తలు సృష్టించారు. తాజాగా, ఈ పుకార్లపై తనికెళ్ల భరణి ఒక వీడియో ద్వారా చాలా సున్నితంగా, అంతే స్పష్టంగా క్లారిటీ ఇచ్చారు. "నా ఆస్తులు చూసి అందరూ షాక్ అవ్వాల్సిందే అని రాశారు, కానీ ఆ వార్తలు చూసి నేనే షాక్ అయ్యాను" అని ఆయన నవ్వుతూ వ్యాఖ్యానించారు. తన ఇంటి ముందు కార్లు ఉన్నాయని చూపిస్తున్న దృశ్యాల్లో వాస్తవం లేదని, ఆ వార్తలు చూసి తన కుటుంబ సభ్యులంతా కలిసి నవ్వుకున్నామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాల నేపథ్యంలో, తాను ఏదో ఒక దేశానికి లేదా ఒక మతానికి మద్దతు ఇస్తున్నట్లు వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. తాను అన్ని మతాలను, అన్ని వర్గాల ప్రజలను సమానంగా గౌరవిస్తానని స్పష్టం చేశారు.

## తండ్రి అయిన యంగ్ హీరో

కోలీవుడ్ యంగ్ హీరో హరీష్ కళ్యాణ్ తండ్రి అయ్యాడు. తన జీవితంలో అత్యంత మధురమైన ఘట్టాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటూ అధికారికంగా ప్రకటించారు.హరీష్ కళ్యాణ్ భార్య నర్మద ఉదయకుమార్ మార్చి 2న ఆడపిల్లకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని తెలుపుతూ హరీష్ ఒక ఎమోషనల్ నోట్ విడుదల చేశారు. "నా జీవితంలోని అద్భుతమైన విషయాన్ని మీతో పంచుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. మా జీవితాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. మార్చి 2వ తేదీన నర్మదకు, నాకు పాప పుట్టింది. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు" అని రాసుకొచ్చారు. తమ కుటుంబంపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు హరీష్ కృతజ్ఞతలు తెలిపారు. "కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు మాపై చూపిస్తున్న ఆదరణ మాకెంతో ఆనందంగా ఉంది. అందరికీ ధన్యవాదాలు.. ఓం నమశివాయ" అంటూ తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. కాగా.. హరీష్ కళ్యాణ్-నర్మద 2022 అక్టోబర్‌లో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. పెళ్లయిన నాలుగేళ్లకు ఈ జంట తల్లిదండ్రులుగా తమ కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ప్రస్తుతం ఈ యంగ్ హీరో తండ్రి అయ్యారనే వార్త తెలియగానే సోషల్ మీడియాలో అభిమానులు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.